www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 202 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య | పేజీలు : 8 | వెల రూ. 2 | గురువారం -22 - అక్టోబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana




2లో

## సుప్రీం ఆదేశాలు మాకు బూస్ట్ ఇచ్చాయి: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- 19 మున్సిపాలిటీల్లో గెలుస్తామన్న పెద్దిరెడ్డి
- నామినేషన్ల ప్రక్రియలో తమ అభ్యర్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపణ
- మిథున్ రెడ్డిపై ఐదు కేసులు పెట్టారని మండిపాటు

### 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం..

# శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

### పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

- ★శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు
- ★రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- ★భద్రత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ
- ★సైబర్ నేరాలపై అప్రమత్తత, టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీసులకు సూచన
- ★అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మిగతా 2 లో

### జగన్ కు షాక్.. సొంత జిల్లాలో టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా 6 మున్సిపాలిటీలు



2లో

- వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి ఎదురుదెబ్బ
- రాయచోటి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వంటి కీలక స్థానాలు టీడీపీ వశం
- నామినేషన్లను అడ్డుకున్నారంటూ వైసీపీ ఆరోపణలు

కడప: రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి కడప జిల్లాలోని కీలక మున్సిపాలిటీలను టీడీపీ నేతృత్వంలోని కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుని

## మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ దోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు



2లో

ఉగ్రవాదాన్ని భారత్ ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ నిరాధారణ ఆరోపణలు

పాకిస్థాన్‌లో అస్థిరత సృష్టించేందుకు 'అజిత్ దోభాల్ డాక్ట్రిన్' అమలు చేస్తోందని విమర్శ



2లో

## అమెరికాలో నిత్యం జరుగుతాయి భారత్‌లో నిరసనలపై మార్కో రూబియో

భారత్‌లో నిరసనలపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పందన

ప్రజాస్వామ్యంలో నిరసనలు సహజమని, అమెరికాలోనూ రోజూ జరుగుతాయని వ్యాఖ్య

దేశ అంతర్గత విషయాల్లో తాను జోక్యం చేసుకోబోనని స్పష్టీకరణ

రిఫైనింగ్ సూపర్‌పవర్‌గా భారత్‌ను కొనియాడిన రూబియో



2లో

## అమెరికా-పాక్ దోస్తీ.. భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

- భారత్‌తో బంధానికి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో హామీ
- వాణిజ్య ఒప్పందానికి అమెరికా కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- పాక్‌తో సంబంధాలు ఘర్షణల నివారణకు ఉపయోగపడతాయని వెల్లడి

# డంప్‌యార్డుపై పోరు.. ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర

డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు



హైదరాబాద్: జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.

# 'చెప్పాం.. చేస్తున్నాం' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి

### స్థానిక ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ‘చెప్పాం.. చేస్తున్నాం’.. స్థానిక ఎన్నికలకు చంద్రబాబు కొత్త నినాదం!
- రెబల్స్‌గా నామినేషన్లు వేస్తే సస్పెన్షన్ తప్పదని కఠిన హెచ్చరిక
- కూటమి పార్టీలతో సమన్వయంతో పనిచేసి మిత్రధర్మాన్ని పాటించాలని సూచన
- టికెట్ రాని నేతలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలపై మిగతా 2 లో



2లో

## తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు: మహేశ్ గౌడ్

- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య

## అమరవీరుల కుటుంబాల

# సంక్షేమానికి ప్రాధాన్యం

### 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం

- ➤శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం
- ➤సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం
- ➤అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది"
- ➤ దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు





హైదరాబాద్: విడతలవారిగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మిగతా 2 లో



2లో

## ఎన్నికల బరిలోకి కవిత పార్టీ.. తొలి ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీకాంత్ గౌడ్

- తొలిసారి ఎన్నికల బరిలోకి తెలంగాణ రక్షణ సేన
- వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ శ్రీకాంత్ గౌడ్
- దసరా పండుగ సందర్భంగా అభ్యర్థిని ప్రకటించిన కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన పార్టీ తరఫున తొలి ఎన్నికల అభ్యర్థిని ప్రకటించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి

# 'చెప్పాం.. చేస్తున్నాం' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. నేడు పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీలతో సమన్వయంపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే రెబెల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తుచేశారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమగ్రంగా వివరించాలని ఆయన నేతలకు పిలుపునిచ్చారు. కూటమిలోని జనసేన, బీజేపీ పార్టీలతో పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాఫీగా, సామరస్యపూర్వకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిత్రధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, జనసేన, బీజేపీలకు కేటాయించిన స్థానాల్లో కూడా రెబెల్స్ లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నొక్కిచెప్పారు. టికెట్లు ఆశించి భంగపడిన నేతలకు భవిష్యత్తులో నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి రెబెల్స్‌గా నామినేషన్లు వేస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారు వెంటనే తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులను ఎంపిక చేయాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

## జగన్ కు షాక్.. సొంత జిల్లాలో
## టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా 6 మున్సిపాలిటీలు

కడప: రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి కడప జిల్లాలోని కీలక మున్సిపాలిటీలను టీడీపీ నేతృత్వంలోని కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుని రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ విజయాలతో జిల్లాపై టీడీపీ పట్టు సాధించినట్లయింది. తాజా పరిణామాల ప్రకారం... ప్రొద్దుటూరు, బద్వేల్, జమ్మలమడుగు, రాయచోటి, రాజంపేట, కమలాపురం మున్సిపల్ ఛైర్మన్ పీఠాలను టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. ముఖ్యంగా రాయచోటిలోని మొత్తం 44 వార్డులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకోవడం విశేషం. మిత్రపక్షమైన బీజేపీకి ఎర్రగుంట్ల మున్సిపాలిటీని కేటాయించి కూటమి ఐక్యతను చాటుకుంది. అంతేకాకుండా, జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల మున్సిపాలిటీపై కూడా టీడీపీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. అయితే, ఈ ఏకగ్రీవాలపై వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. అధికార కూటమి అక్రమాలు, దౌర్జన్యాలతో తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుందని, కొన్నిచోట్ల నామినేషన్ పత్రాలను అక్రమంగా తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దాడులు, బెదిరింపులతో తమను ఎన్నికల నుంచి తప్పించలేరని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ విజయాలపై కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి స్పందిస్తూ... ఉమ్మడి కడప జిల్లాలో ప్రజలు సరికొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పరిణామాలు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు కడప జిల్లా రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి.

## జనసేన అభ్యర్థన.. రెండు గుర్తులను
## తొలగించిన ఎన్నికల సంఘం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న వేళ, రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనసేన పార్టీ చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే గుర్తుల జాబితా నుంచి 'బకెట్', 'పెన్ స్టాండ్' గుర్తులను తాత్కాలికంగా తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తమ పార్టీ అధికారిక గుర్తు అయిన 'గాజు గ్లాసు'ను ఈ రెండు గుర్తులు పోలి ఉన్నాయని, దీనివల్ల ఓటింగ్ సమయంలో ఓటర్లు గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని జనసేన పార్టీ ప్రతినిధులు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. గత ఎన్నికల అనుభవాలను ఉటంకిస్తూ, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా ఎన్నికలు పారదర్శకంగా జరగాలని కోరారు. జనసేన వాదనను పరిశీలించిన ఎస్ఈసీ, ఓటర్ల స్పష్టతకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిటర్నింగ్ అధికారులు స్వతంత్రులకు గుర్తులు కేటాయించేటప్పుడు ఈ రెండు గుర్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ కేటాయించవద్దని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల సంఘం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల జనసేన వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## ఏపీ మున్సిపల్ ఎన్నికలు: ఎస్ఈసీకి సుప్రీంకోర్టు
## కీలక ఆదేశాలు, అభ్యర్థుల జాబితా వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల గడువును పొడిగించేందుకు నిరాకరించిన ధర్మాసనం, వైసీపీ ఫిర్యాదు చేసిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రం పరిశీలన జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించింది. దీంతో పాటు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25వ తేదీకి వాయిదా వేసింది. తమ అభ్యర్థులను 19 చోట్ల నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, హింసకు పాల్పడ్డారని ఆరోపిస్తూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని, ఈ ప్రక్రియకు విఘాతం కలుగుతుంటే రాజ్యాంగ కోర్టులు మౌనంగా ఉండలేవని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లో వాటిని పరిశీలించి, నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించాలా వద్దా అనే దానిపై రేపటి లోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అవసరమైతే జిల్లా కలెక్టర్ ఎదుట నామినేషన్లు వేసే అవకాశం కల్పించాలని సూచించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై అక్టోబర్ 27న తమకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయంపైనే కేంద్రీకృతమైంది.

## అమెరికా నుంచి తిరిగివస్తున్న ఐటీ నిపుణులు..
## ప్రధాని మోదీకి విజయసాయి రెడ్డి కీలక విజ్ఞప్తి!

అమరావతి: అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తున్న ఐటీ నిపుణుల ప్రతిభను దేశాభివృద్ధికి సమర్థంగా వినియోగించుకోవాలని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక సోషల్ మీడియా పోస్టులో తన అభిప్రాయాలను పంచుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన నూతన విధానాల కారణంగా ఇప్పటికే 12,700 మందికి పైగా భారతీయ ఐటీ నిపుణులు స్వదేశానికి తిరిగి వచ్చారని, ఈ సంఖ్య ఇంకా పెరుగుతోందని విజయసాయి రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. ఇది కేవలం రివర్స్ మైగ్రేషన్ కాదని, ఎంతో విలువైన ప్రపంచ స్థాయి అనుభవం, మేధో సంపద తిరిగిరావడంగా చూడాలని ఆయన అన్నారు. ఈ పరిణామం భారత్‌కు ఒక గొప్ప అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాలని కోరారు. తిరిగి వస్తున్న నిపుణులకు ప్రపంచ స్థాయి దేశీయ కంపెనీలను స్థాపించి, నడిపించే సత్తా ఉందని విజయసాయి రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నాయకత్వంలో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే క్రమంలో వీరు విలువైన ఆస్తిగా మారతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేధో సంపదను సరైన మార్గంలో ఉపయోగించుకుని, భారత సాంకేతిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చాలని ఆయన సూచించారు.

## ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం
## బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్టులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

# 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం.. శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.

శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులు

రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం

హైదరాబాద్: విడతలవారిగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మారుతున్న నేర స్వభావాలు, సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీసు అమరవీరుల స్మారక దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు నివాళులర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శాంతి భద్రతల ప్రాధాన్యత, పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఎంతో భావోద్వేగమైన రోజు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరులకు నివాళులు. శాంతిభద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేనివి. అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేస్తూ, "వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేం. వారందరికీ హృదయపూర్వక నివాళులు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని" అన్నారు. "ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాల బాధలను పూర్తిగా తీర్చలేకపోవచ్చు. కానీ వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పిల్లల చదువు, భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుంటుంది" అని చెప్పారు. "రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులు ఒక్కటే సరిపోవు. రోడ్లు భవనాలు నిర్మిస్తే అభివృద్ధి కాదు. ప్రజలు నిర్భయంగా జీవించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. పరిశ్రమలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా, ఐటీ, పర్యాటకం అభివృద్ధి చెందాలంటే.. శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం. అందుకే ప్రజా ప్రభుత్వం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పోలీసు శాఖను బలోపేతం చేయడానికి 2025 అక్టోబర్ నాటికే దాదాపు 16 వేల మంది కానిస్టేబుళ్లు ఎస్ఐలను నియమించాం. సిబ్బంది కొరతను తగ్గించడానికి కొత్త నియామకాలు చేపడుతున్నాం. 2026లో పోలీస్ శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతించాం. విడతలవారిగా భర్తీ చేసుకుంటూ 2028 లోగా పోలీస్ శాఖలో అన్ని భర్తీ చేసి పోలీసు శాఖలో సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తాం. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఎన్నడూలేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచాం. విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు గతంలో రూ. 40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దాన్ని ఏకంగా రూ. 1 కోటికి పెంచాం. హెడ్-కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు గతంలో రూ. 45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ. 1 కోటికి పెంచాం. ఎస్ఐలకు రూ. 45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ. 50 లక్షలు ఉంటే దీనిని రూ. 1.25 కోట్లకు పెంచాం. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ. 50 లక్షలు ఉంటే రూ. 1.50 కోట్లు పెంచాం.

ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు 1 కోటి రూపాయలు పరిహారం ఉంటే దానిని రూ. 2 కోట్లకు పెంచడం జరిగింది. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం. మరింత ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి త్యాగాలను గుర్తించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత. అమరుల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, ఇంటి స్థలం ఉచిత విద్య, వైద్య సహాయం అందిస్తున్నాం. వైద్య విద్యలో ప్రత్యేక సీట్లను అమలు చేస్తున్నాం. భద్రత సంక్షేమ నిధి నుంచి రూ 16 లక్షలు, సంక్షేమ నిధి నుంచి మరో రూ. 8 లక్షల అందించాలని నిర్ణయించాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం. ఈ ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నా. హోంగార్డుల వైద్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి. హోదా ఏదైనా ప్రతి ఒక్కరి కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తుంది. పోలీసు శాఖలో హోంగార్డు స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలు చదువుకోవడానికి రంగారెడ్డి జిల్లా మంచిరేవుల ప్రాంతంలో 44 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. "డ్రగ్స్, గంజాయి వ్యాప్తి అత్యంత ప్రమాదకరంగా మారుతోంది. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీ గారిని అభినందిస్తున్నా. కల్తీ ఆహారంపై ఉక్కు పాదంతో అణచివేసేందుకు కొత్తగా టీజీ సేఫ్‌ను ప్రారంభించాం. అలాగే, షీ-టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మహిళల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాం. మహిళలకు అండగా నిలవాలనే సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు 'ఘుఅంఔత్పవతీ' కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రారంభించాం. మహిళలు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ అందించడానికి ఏప్రిల్‌లో స్పందన -- తక్షణ రక్షణ బృందాలను ప్రారంభించాం" అని చెప్పారు. "పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలనుకుంటున్నా. మీరు కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేం. మీ కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరు. కానీ మీ బాధలో మీరు ఒంటరివారు కాదు. మీకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది. పోలీసు శాఖ అండగా ఉంటుంది. తెలంగాణ సమాజం అండగా ఉంటుంది" అని భరోసానిచ్చారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి ఒక మాట.. మీ క్రమశిక్షణే మీ బలం. మీ నిజాయితీయే మీ గౌరవం. ప్రజలకు మీరు అందించే భరోసాయే మీకు లభించే గొప్ప గుర్తింపు. ప్రజల భద్రతకు మీరు అండగా నిలవండి. మీ సంక్షేమానికి, మీ కుటుంబాల భవిష్యత్తుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరులను గౌరవించడమంటే కేవలం నివాళులు అర్పించడం కాదు. అమరుల త్యాగాలను గౌరవించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం కూడా అంతే ప్రాధాన్యమైనవి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేసే విషయంలోనే అసలు విషయం దాగి ఉంది. సమస్య పరిష్కారమవుతుందని పోలీసులపై నమ్మకంతో వచ్చే సామాన్యులతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలి. క్రిమినల్స్‌తో కఠినంగా వ్యవహరించాలి" అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ గారితో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## సుప్రీం ఆదేశాలు మాకు బూస్ట్ ఇచ్చాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తమ పార్టీకి ఎంతో బూస్ట్ ఇచ్చాయని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పు నేపథ్యంలో 19 మున్సిపాలిటీలలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేసి గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియలో వైసీపీ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. తమ వారిని నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడం, గందరగోళం సృష్టించడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు సులభంగా నామినేషన్లు వేసేందుకు పోలీసులు సహకరించారని విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి, నోటీసులు జారీ చేస్తున్నారని పెద్దిరెడ్డి ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిని ఐదు కేసుల్లో ఏ-1గా చేర్చారని ఆయన తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కేసులు పెట్టినా తమ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు జోక్యంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామని, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించి, అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణకు బీసీ సీఎం..
## కానీ ఇప్పుడే కాదు: మహేశ్ గౌడ్

హైదరాబాద్: తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని,

అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

## అమెరికాలో నిత్యం జరుగుతాయి
## భారత్‌లో నిరసనలపై మార్కో రూబియో

ఢిల్లీ: భారత్‌లో జరుగుతున్న నిరసనలపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు, రాజకీయ విభేదాలు సర్వసాధారణమని, ఇలాంటివి తమ దేశంలోనూ నిత్యం జరుగుతుంటాయని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీలో జరుగుతున్న నిరసనల గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన పైవిధంగా స్పందించారు. భారత్‌లో నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వం మితిమీరిన బలప్రయోగం చేస్తోందంటూ ఐక్యరాజ్యసమితి నిపుణులు ఇటీవల చేసిన విమర్శలపైనా రూబియో అభిప్రాయం కోరారు. దీనిపై ఆయన బదులిస్తూ, "ఒక దేశ అంతర్గత అంశాల్లో నేను జోక్యం చేసుకోను. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ. ప్రజలు బయటకు వచ్చి నిరసనలు చేస్తున్నారంటే, అక్కడ రాజకీయ చర్చలు, అభిప్రాయ భేదాలు ఉన్నాయని అర్థం. ఇది ఆరోగ్యకరమైన సంకేతమే," అని వివరించారు. ప్రస్తుతం మూడు రోజుల భారత పర్యటనలో ఉన్న మార్కో రూబియో.. గుజరాత్‌లోని జామ్‌నగర్‌ను సందర్శించనున్నారు. అక్కడ ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన చమురు శుద్ధి కర్మాగారాన్ని పరిశీలిస్తారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌ను "రిఫైనింగ్ సూపర్‌పవర్"గా అభివర్ణించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో, వెనెజువెలా చమురుకు అమెరికా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్న తరుణంలో రూబియో పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ఇంధన, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా సాగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర
## అజిత్ దోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

ఢిల్లీ: భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది.

"దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్‌ను ప్రస్తావిస్తూ "దోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు. భారత్ అణు విధానాన్ని కూడా జమిల్ తీవ్రంగా విమర్శించారు.

భారత్ ప్రకటించిన 'నో ఫస్ట్ యూజ్' (మొదటగా అణ్వస్త్రాలను ప్రయోగించం) విధానం కేవలం ఒక దౌత్యపరమైన బూటకమని కొట్టిపారేశారు. గతేడాది 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్.. అణు, సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల బ్రహ్మోస్ క్షిపణులను ఉపయోగించిందని ఆరోపించారు. అయితే, బ్రహ్మోస్ కేవలం సంప్రదాయ వార్‌హెడ్‌లను మాత్రమే మోసుకెళ్లగలదని, అది వ్యూహాత్మక బలగాల పరిధిలోకి రాదని భారత వర్గాలు గతంలోనే స్పష్టం చేశాయి.

భారత్‌కు న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (ఎన్ఎస్‌జీ) మినహాయింపును అంతర్జాతీయ సమాజం సమీక్షించాలని జమిల్ డిమాండ్ చేశారు. పురాణాలను జాతీయ శక్తితో ముడిపెట్టే ప్రమాదకరమైన భావజాలం భారత సైనిక ఆలోచనా విధానంలో ఉందని, ఇది ఈ ప్రాంత భద్రతకు పెను ముప్పుగా పరిణమించిందని ఆయన వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య కొంతకాలంగా ఉగ్రవాదం, అణు విధానాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆఫ్ఘన్ గడ్డపై నుంచి తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదులకు భారత్ మద్దతిస్తోందని పాక్ ఆరోపిస్తుండగా.. తమ దేశంలో దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని భారత్ బలంగా వాదిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ వ్యూహాత్మక ప్రణాళికల విభాగానికి మాజీ అధిపతి అయిన జమిల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## అమెరికా-పాక్ దోస్తీ..
## భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

ఢిల్లీ: అమెరికా, పాకిస్థాన్ మధ్య సాన్నిహిత్యం పెరుగుతున్న వేళ భారత్‌కు అగ్రరాజ్యం భరోసా ఇచ్చింది. ఇతర దేశాలతో తమ సంబంధాల వల్ల భారత్‌తో బంధానికి ఎలాంటి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం, పరస్పర సహకారానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌తో సంబంధాలు అవసరమేనని రూబియో అన్నారు. ఆ దేశంతో తమకున్న సంబంధాలను సానుకూలంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. భారత్‌ను ఆందోళనకు గురిచేసే చర్యలను పాకిస్థాన్ నిరుత్సాహపరిచేలా తమ ప్రభావాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. తద్వారా ప్రాంతీయ ఘర్షణలు తలెత్తకుండా చూడవచ్చని అభిప్రాయపడ్డారు.

భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం చేస్తున్న ప్రయత్నాలు, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న చర్చలు తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను 1970ల నాటి అమెరికా విదేశాంగ విధానంతో పోల్చడం సరికాదని రూబియో అన్నారు. అప్పట్లో ప్రచ్ఛన్న యుద్ధం సహా అనేక పరిణామాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ హయాంలో పాకిస్థాన్ సైనిక పాలకులకు వాషింగ్టన్ మద్దతుగా నిలిచింది. రెండు రోజుల భారత పర్యటనలో ఉన్న రూబియో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా స్పందించారు. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధానికి పరిష్కారం కనుగొనడం అంత సులువు కాదని అన్నారు. సమస్యను పరిష్కరించడం తేలికై ఉంటే ఇప్పటికే యుద్ధం ముగిసిపోయేదని వ్యాఖ్యానించారు.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక


# తాళ్లరేవులో ఎంపీటీసీ నామినేషన్లకు శ్రీకారం..



## తొలిరోజు 10 దాఖలు

తాళ్లరేవు,మహి న్యూస్,అక్టోబర్ 21: తాళ్లరేవు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండలంలోని 24 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి తొలిరోజు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు మొత్తం 10 నామినేషన్లు దాఖలు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్. నాగమల్లేశ్వరరావుకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. కోరంగి-3 ఎంపీటీసీ స్థానం నుంచి సీతారామపురం గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కాదా సత్యవెంకట కుమారి వైఎస్సార్‌సీపీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. అదే స్థానం నుంచి టీడీపీ తరఫున మాజీ ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, సీపీఎం తరఫున టేకుమూడి ఈశ్వరరావు నామినేషన్లు సమర్పించారు. సుంకరపాలెం ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా మోపూరి లక్ష్మీదేవి నామినేషన్ దాఖలు చేశారు. జార్జిపేట స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పేర్ని ఆదినారాయణమూర్తి నామినేషన్ సమర్పించారు. తాళ్లరేవు-2 స్థానం నుంచి టీడీపీ అభ్యర్థులుగా గంటా రమేష్, సాధనాల రామసుందర్ నామినేషన్లు దాఖలు చేశారు. జార్జిపేట స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా కడియం వెంకటేశ్వరరావు, పి. మల్లవరం-1 స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా వెంటపల్లి సత్యవతి నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కోరంగి ఎస్సై పి. సత్యనారాయణ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.





# ఎంపీటీసీ ఎన్నికల వేళ పోలీసుల ప్రత్యేక నిఘా

## అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ చైతన్యకృష్ణ




తాళ్లరేవు, మహి న్యూస్, అక్టోబర్ 21: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల తొలిరోజు సందడిగా మారింది. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ చైతన్యకృష్ణ తెలిపారు. మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఫారసు దర్శనాలకు బ్రేక్

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో దేవస్థానం కీలక నిర్ణయం



ఇంద్రకీలాద్రి, మహి న్యూస్, అక్టోబర్ 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులోకి వచ్చిన నేపథ్యంలో, విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఎటువంటి సిఫారసు లేఖలను అనుమతించబోమని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆలయ ఈవో శీనా నాయక్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నంత వరకు సిఫారసు ఆధారంగా కల్పించే దర్శనాలు పూర్తిగా రద్దు చేయబడ్డాయి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు చేసిన సిఫార్సుల ద్వారా దర్శనంకు అనుమతి లేదని, అయితే, స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ పరధిలోని వారికి మాత్రమే నిబంధనల ప్రకారం దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు వారి ద్వారా వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆలయయంత్రాంగంతో పూర్తిస్థాయిలో సహకరించాలని ఈవో విజ్ఞప్తి చేసారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేదని, సత్వర దర్శనం అందుబాటులో ఉంటుందని ఈవో పేర్కొన్నారు.

# ఆమె... దుర్గం ఆమే దుర్గమ్మ



సృష్టికి మూలం స్త్రీ శక్తి. ఆ శక్తికి రూపమే నవరూప దుర్గ. నాడు మహిషాసురుణ్ణి సంహరించడానికి ప్రతిచోటా ప్రత్యక్షమైంది దుర్గ. నేడు తన పురోగతికి అడ్డంకి ఉన్న ప్రతిబాటా తనదిగా చేసుకుంది ఆధునిక మహిళ. బడిలో, పైరుమడిలో, కార్ఖానాలోటెక్ సంస్థల్లో, అంతరిక్ష కేంద్రాల్లో చదువు, విజ్ఞానం, ఆత్మవిశ్వాసం అనే ఆయుధాలతో ఆమె జయకేతం. పల్లెలు, చిన్న చిన్న పట్టణాల్లో సహస్ర చిహ్నాల సమస్త వృత్తుల్లో స్త్రీలు నవ దుర్గలుగా రాణిస్తున్నారు. ఈ విజయదశమి వేళ తెలుగు నేలపై నవశక్తికి విజయమాల. 'నా ఆత్మవిశ్వాసమే నా ప్రథమ ఆయుధం'... ఇదీ నేటి మహిళ అంటున్న మాట. తన విజయాలతో చాటుతున్న మాట. నిజమే. ఆత్మవిశ్వాసానికి మించిన ఆయుధం లేదు. దానిని చేతబట్టి ముందుకు సాగేకొద్దీ స్త్రీలకు దారులు తెరుచుకుంటున్నాయి. కొత్త ఆయుధాలు చేతికి చిక్కుతున్నాయి. అలనాడు ముక్కోటి దేవతలు తమ శక్తులన్నింటినీ దారబోసి ఆయుధాలుగా మలిచి ఇస్తే అమ్మవారు మహిషాసురుడిని వధించిందట. కానీ, నేటి అమ్మాయిలు ఎవరి నుంచో ఆయుధాలు ఆశించడం లేదు. వారు సంహరించాల్సిన మహిషాసురుడూ ఒక రూపంలో లేడు. వివక్ష, అభద్రత, అసమానత, హింస, దురాచారం... ఈ మహిషాసురందరినీ సంహరించాలి. అందుకని స్త్రీలు తమ ఆయుధాలను తామే సమకూర్చుకోవాలి. ఈ విజయదశమి వేళ, మన చుట్టూ ఉన్న మహిళలను పరికిస్తే కాలంతో పాటు మారిన వారి అస్త్రధారణ, ఆ ఆయుధాలతో వారు సాధిస్తున్న విజయాలు స్పష్టంగా కనిపిస్తాయి.

### కలం పట్టిన సరస్వతులు

వరంగల్‌కు చెందిన అనురాధ (32) సివిల్స్ కోచింగ్ తీసుకుంటూ, పార్ట్ టైమ్‌గా పిల్లలకు పాఠాలు చెబుతోంది. 'మా నాన్న నన్ను పెళ్లి చేసుకోమన్నప్పుడు నా చేతిలో ఉన్న పెన్నే నన్ను కాపాడింది. ఆ చదువే నాకు ధైర్యాన్ని ఇచ్చింది. నా దృష్టిలో అజ్ఞానాన్ని, అణచివేతను ఎదిరించే అసలైన అస్త్రం ఈ పెన్నే' అంటుందామె. ఒకప్పుడు ఆడపిల్ల చేతికి పుస్తకం అందడమే గగనం. కానీ ఇవాళ అదే పుస్తకం, పెన్ను ఆమె చేతిలో అత్యంత పదునైన ఆయుధాలుగా మారాయి. తరగతి గదుల నుంచి కోర్టు హాల్స్ దాకా స్త్రీలు తమ మేధోశక్తితో, కలం బలంతో సరికొత్త చరిత్ర రాస్తూ విజయం వైపు అడుగులు వేస్తున్నారు.

### మౌస్ క్లిక్‌తో మార్కెట్ వేట

పండుగ హడావిడిలో ఇల్లంతా పిండివంటల వాసనలు వస్తుంటే డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ల్యాప్‌టాప్‌లో సీరియస్‌గా కోడింగ్ చేస్తోంది 24 ఏళ్ల లాస్య. 'మా అమ్మమ్మ కాలంలో దసరా అంటే కొత్త బట్టలు, పిండి వంటలు.... నాకు మాత్రం ఈ దసరా పండుగ నా ఐటీ కెరీర్‌లో సాధించిన విజయానికి గుర్తు. ఈ ల్యాప్‌టాప్ నా చేతిలో లేకపోతే నేను ఇక్కడిదాకా వచ్చేదాన్ని కాదు' అంటుంది తను. 'నా ల్యాప్‌టాప్ నా ఖడ్గం, నా గుర్రం, నా రాజ్యం అన్నీ ఇదే' అంది నవ్వుతూ. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన సుజాత (42) గృహిణిగా ఉంటూనే తన స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ సాయంతో ఇంట్లోనే తయారుచేసిన ఆర్గానిక్ ప్రోడక్ట్స్‌ను ఆన్ లైన్ వేదికగా అమ్ముతూ సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ గా మారుతున్నారు. 'ఒకప్పుడు నా ప్రపంచం వంటిల్లే. కానీ ఒక మంచి బిజినెస్ ఐడియా, నా చేతిలోని ఫోన్ నా ప్రపంచాన్ని మార్చేశాయి. ఇవాళ వేలాది మంది కస్టమర్లు నన్ను నమ్ముతున్నారు. నా ఫోనే నా బిజినెస్ అస్త్రం' అని గర్వంగా చెబుతున్నారామె. కోడింగ్ స్క్రీన్ల మీద కదిలే ఐటీ ఉద్యోగినుల వేళ్ల నుంచి, సోషల్ మీడియాలో బిజినెస్ చేసే గృహిణుల దాకా... ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్ లు నేడు మహిళల ఆర్థిక స్వేచ్ఛకు అజేయమైన ఆయుధాలుగా మారాయి. ఇంకా చె??పాలంటే ఎవరి దగ్గరైతే మంచి ఐడియా ఉందో వారి చేతిలో ఒక గాండీవం ఉన్నట్టే భావించాల్సి వస్తోంది.

### స్టీరింగ్ వీల్ నుంచి మైక్రోస్కోప్ దాకా

ఆర్థిక స్వేచ్ఛతో పాటు తమ రాకపోకలపై స్వీయ నియంత్రణ నేటి స్త్రీలకు అసలైన రక్షణ కవచం. విజయవాడకు చెందిన రమ్య (28) ప్రతిరోజూ ఉదయాన్నే తన స్కూటీపై ఆఫీస్‌కు బయల్దేరుతుంది. 'నాకు టూ వీలర్ నడపడం వచ్చాకే నాలో భయం పోయింది. ఎవరిపైనా ఆధారపడకుండా నా ప్రయాణాన్ని నేనే నిర్ణయించుకుంటున్నాను. ఈ స్టీరింగ్ వీల్ నా చేతిలో ఉంటే నా జీవితపు పగ్గాలు నా చేతిలో ఉన్నట్టే' అందామె. స్వయంగా డ్రైవ్ చేసే ఉద్యోగినులే కాదు రీసెర్చ్ ల్యాబ్స్‌లో మైక్రోస్కోప్‌లు పట్టి కొత్త ఆవిష్కరణలు చేస్తున్న శాస్త్రవేత్తలుగా, సరికొత్త స్టార్టప్ కంపెనీలను విజయవంతంగా నడిపిస్తూ మేనేజ్‌మెంట్ రంగానికి కొత్త పాఠాలు నేర్పుతున్న లీడర్లుగా, అంతరిక్షాన్ని గాలించే వ్యోమగాములుగా మహిళలు తమ రూపాన్ని మార్చుకున్నారు. నిర్ణయాలు తీసుకునే అధికారం, రిస్క్ తీసుకునే ధైర్యమే ఈ తరం నారీమణుల ప్రధాన ఆయుధాలుగా మారాయి. దసరా అంటే కేవలం పూజ గదిలో పాత వస్తువులను పెట్టి దండం పెట్టడం మాత్రమే కాదు. మన ఇంట్లో ఉంటూ నిత్యం అస్త్రధారణ చేసి, ఆయుధాలకు పదునుపెట్టుకుంటూ జీవితాల్ని గెలుస్తున్న మహిళల ప్రతిభను గుర్తించడం. వారి ఆత్మవిశ్వాసానికి సమాజం గౌరవమిచ్చినప్పుడే నిజమైన పండుగ శోభ. ఆయుధాలు ఇంటిని మాత్రమే కాదు దేశాన్ని నిర్మిస్తున్నాయి. ఆయుధాలు పట్టుకున్న ప్రతి మహిళే ఈ కాలపు దుర్గ.

### 1 ఎవరి మీదా ఆధారపడకుండా!

తెలంగాణలోని మేడ్చల్ ఆర్టీసీ కాలనీ, కృపాకాలనీ, వినాయక్‌నగర్... తదితర కాలనీలలో ఆటో సుజాత అంటే తెలియని వారుండరు. సెలవు రోజంటూ లేకుండా రోజూ ఆటో నడుపుతూ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తుంది. ఆ చెత్తను డంప్ యార్డ్‌కు తరలిస్తుంది. మేడ్చల్ సర్కిల్‌లో పెయిడ్ ఆటో ట్రాలీ నడిపే కార్మికురాలు సుజాత. ఎనిమిదేళ్లుగా ఉదయం నాలుగు గంటలకే దినచర్యను మొదలుపెట్టే సుజాత, చెత్త సేకరణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఇద్దరు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలన్న తపనే కాదు, 'ఎవరి మీదా ఆధారపడకుండా రెక్కల కష్టాన్ని నమ్ముకునే బతుకే సంతృప్తిని ఇస్తుంది' అని చెబుతుంది.

### 2. చిన్నారిని వెంట తిప్పుతూ విధులు

తెలంగాణలోని మేడ్చల్ పోస్టాఫీస్‌లో సౌమ్య పోస్ట్ ఉమన్‌గా నాలుగేళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తోంది. నగరంలోని మౌలాలి ఆర్టీసీ కాలనీలో ఉండే సౌమ్య నిత్యం ట్రైన్‌లో మేడ్చల్‌కు వస్తూ స్టేషన్ నుంచి పోస్టాఫీస్‌కు యాక్టివాపై వస్తుంది. ఆమెకు 10 నెలల కుమారుడు ఉన్నాడు. కుమారుడిని ఇంట్లో వదిలే పరిస్థితి లేకపోవడంతో ఆమె తన ద్విచక్రవాహనాన్ని మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో పార్క్ చేసి ఇంటికి రైలు ద్వారా ప్రయాణం చేస్తుంది. కుమారుడిని ఇంటి నుంచి మేడ్చల్ వరకు చంకలో పెట్టుకొని, స్టేషన్‌లో దిగాక బాబును బేబీ క్యారియర్ బెల్ట్‌లో పెట్టుకొని తన విధులు నిర్వర్తిస్తోంది. రెండు చేతుల్లో బండి, ఓ బ్యాగులో లెటర్లు, ముందు భాగంలో కుమారుడు.. ఇంత కష్టం ఉన్నా ద్విచక్రవాహనంపై ఇంటింటికి వెళ్లి తపాలాను సకాలంలో అందజేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది.

### 3. మోటార్ మెకానిక్, బావుల మోటార్లు...

మోత్కూరుకు చెందిన గుగ్గిల్లపల్లి అరుణ డెబ్బై ఏళ్ల వయస్సులో మోటార్ మెకానిక్ రిపేరింగ్‌ను అలవోకగా చేస్తుంది. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు. ఐటీఐ చదివిన భర్త పాపిరెడ్డి ఎలక్ట్రికల్ మోటార్ వైండింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. భర్త ఒక్కరి కష్టంపైనే పిల్లల చదువు, పోషణ సాధ్యం కాదని ఆలోచన చేసిన అరుణ మెకానిక్‌గా మారింది. వ్యవసాయ ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, రీవైండింగ్, స్ప్రేచేసే పంపులు, వంట గ్యాస్ స్టౌల రిపేర్‌లో నైపుణ్యం పెంచుకుంది. యాభైఏళ్లుగా ఈ పనులు చేస్తున్నాను అని చెప్పిన అరుణ బావుల్లోని మోటార్ల రిపేరింగ్, రీవైండింగ్ పనులు చేసేటప్పుడు కాలిపోయిన కాపర్ వైరు మార్చడం మొదట్లో కష్టంగా ఉండేదని, ప్రాక్టీస్ మీద తర్వాత సులువుగా మారిందని తెలిపింది. పిల్లల పెళ్లిళ్లు చేసి, బాధ్యతలు తీరినా 'మమ్మల్ని బతికించింది ఈ మెకానిక్ పనే' అంటూ రోజుకు పది గంటలు రిపేర్ పనులు చేస్తుంటుంది అరుణ.

### 4. ఉపాధి మాత్రమే కాదు సేవ కూడా!

మచిలీ పట్నంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో ఎనిమిదేళ్లుగా ఆయాగా పనిచేస్తోంది సరోజనమ్మ. భర్త పదిహేనేళ్ల క్రితం మరణించాడు. భర్త తల్లితో పాటు, తను, తన కూతురు బతకడానికి ఊళ్లోనే భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ, గేదెలను మేపుతూ, వాటి పాలు అమ్ముకుంటూ జీవించేది. కూతురుకు మంచి చదువు చెప్పించాలంటే ఆ కష్టం సరిపోదనిపించేది. తెలిసిన వాళ్లు హాస్పిటల్‌లో పని ఇప్పిస్తే ఆయాగా చేస్తున్నాను. ఇప్పుడు నా కూతురు చదువుకుని, ఉద్యోగం చేస్తోంది' అని ఆనందంగా వివరించింది సరోజనమ్మ. హాస్పిటల్‌లో ఫ్లోర్ ఊడ్వడం, తుడవడం.. వంటి పనులే కాదు స్వచ్ఛందంగా రోగులకు సేవ కూడా చేస్తూ అందరి మెప్పు పొందుతోంది.

### 5. యువతకు స్ఫూర్తి

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం సజ్జన్‌పల్లి గ్రామానికి చెందిన నాగయ్య, సాలవ్వల కూతురు పుట్టి గంగవ్వ. పక్క ఊరు శెట్పల్లి సంగారెడ్డికి రోజూ సైకిల్ మీద వెళ్లి పదో తరగతి వరకు, ఆ తర్వాత లింగంపేట మండల కేంద్రానికి వెళ్లి ఇంటర్మీడియట్ చదివింది. బైకు, ట్రాక్టర్, లారీ .. నడపడం నేర్చుకుంది. ఇంటి దగ్గరే ఉంటూ వ్యవసాయ పనులకు, అలాగే ట్రాక్టర్, కారు, లారీ డ్రైవర్‌గా వెళుతుండేది. నాలుగేళ్ల పాటు రైస్‌మిల్‌లో ఆపరేటర్‌గా పనిచేసింది. ఎనిమిదేళ్ల కిందట పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్లు, ట్యాంకర్లు సరఫరా చేయడంతో గ్రామంలో డ్రైవింగ్ లైసెన్సు ఉన్న గంగవ్వను ట్రాక్టర్ డ్రైవర్‌గా నియమించారు. దీంతో ట్రాక్టర్ నడుపుతూ చెత్త సేకరణ పనులు చూసుకుంటుంది. నిచ్చెన సాయంతో స్తంభాలు ఎక్కి విద్యుత్ దీపాలను సరిచేస్తుంది. తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకుంది. అనారోగ్యంతో ఎనిమిదేళ్ల కిందట తండ్రి నాగయ్య ఏడాది కిందట తల్లి సాలమ్మ మరణించారు. గంగవ్వ డ్రైవర్‌గా చేస్తూనే వ్యవసాయ పనులు కూడా చేస్తుంది. లింగంపేట మండల కేంద్రానికి వెళ్లాలన్నా, ఎల్లారెడ్డి పట్టణానికి వెళ్లాలన్నా గంగవ్వ బైకు తీసుకుని వెళ్లి పనులు చేసుకుని వస్తుంది. సొంతంగా ఎదిగి, గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలిచింది.

### 6. తండా నుంచి నగరానికి...

కష్టంతో సొంతింటి వరకుఆమె పేరు లఖావత్ కమల. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ సమీపంలోని తిమ్మంపేట తండావాసి లఖావత్ కమలకు 16 ఏళ్ల వయసులో పెళ్లైంది. పెళ్లయిన కొంతకాలానికే భర్త మోహన్ తో కలిసి ఊరిని వదిలి నగరానికి వచ్చింది. భర్త మోహన్ కూలి పనులకు వెళ్లేవాడు. ఇద్దరు పిల్లలు పోషణతో పాటు హనుమకొండలోని దర్గా శాస్త్రినగర్‌లో స్థలం కొనుగోలు చేసి సొంతింటిని నిర్మించుకున్నారు. ఒకప్పుడు అద్దె ఇంట్లో ఉంటూ రేపటి జీవితం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందిన కుటుంబం.. నేడు సొంతింట్లో గౌరవంగా జీవిస్తోంది. పుట్టి పెరిగిన తండాలో రెండెకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ట్రాక్టర్, బైక్ సమకూర్చుకున్నారు. క్రమంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడి సొంతింటిని నిర్మించుకుంది. పని మనిషిగా మొదలైన ఆమె ప్రయాణం.. ఇంటి మనిషిగా ఎదిగే స్థాయికి చేరింది.

### 7. బతుకు బండికి ఆత్మాభిమానమే చక్రం

మహిళలు అంతగా ఆసక్తి కనపరచని స్వచ్ఛ ఆటోడ్రైవర్‌గా అవతారమెత్తి కుటుంబ పోషణలో తానూ సగమై నిలిచింది కంది మమత. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి చెందిన కంది మమత కుటుంబ పోషణ నిమిత్తం స్వచ్ఛ ఆటో డ్రైవర్ కమ్ ఓనర్ స్కీంలో చేరి తానే స్వయంగా ఆటోను నడిపిస్తూ, సమీపంలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తోంది. భర్త సంతోష్ గర్రెపల్లి గ్రామంలోనే విగ్రహాల తయారీతో ఉపాధి పొందుతున్నాడు. ఆదాయం సరిపోక ఇబ్బందులను ఎదుర్కొంటుండంతో సొంతంగా స్వచ్ఛ ఆటో డ్రైవర్ కమ్ ఓనర్‌గా మారింది. రోజూ తెల్లవారు జాము 4.30 గంటలకే గర్రెపల్లి నుంచి కరీంనగర్‌కు 18 కిలోమీటర్ల దూరం ఆటోను నడుపుకొంటూ వచ్చి, తనకు కేటాయించిన 25వ డివిజన్ లో తానే స్వయంగా ఇంటింటికి తిరుగుతూ సేకరించిన చెత్తను మధ్యాహ్నం 12 గంటలకు డంప్‌యార్డ్‌కి తరలించి, తిరిగి ఇంటికి వెళుతుంది. ఇలా రోజూ కనీసం 50 కిలోమీటర్ల మేర ఆటో నడిపి మధ్యాహ్నానికి ఇంటికి చేరుతుంది. 'ఆడోళ్లు ఆటో నడుపుడేంది' అంటూ వినిపిస్తున్న వ్యాఖ్యలు పట్టించుకోకుండా... 'అమ్మయైనా ఆటో నడుపుతోంది చూడు'...అంటూ పోత్సహించే మాటలే తాను వింటానంటూ చిరునవ్వుతో తన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తోంది.

### 8. ప్రయాణికుల రక్షణ కోసం నిలబడి...

లక్ష్మీ కళ్యాణి మొదట గృహిణిగానే ఉండేది. కుటుంబ పోషణ, పిల్లల చదువుల్లో తనూ భాగం అవ్వాలంటే సంపాదన తప్పదు అనుకుంది. డిగ్రీ వరకు చదువుకుంది. 'కానీ, ఏ పనిని ఎంచుకోవాలో మొదట తెలిసేది కాదని, ఏ ఉద్యోగం చేయాలా అని ఆలోచించినప్పుడు పేపర్‌లో మహిళా కానిస్టేబుళ్ల నియమాకం ప్రకటన కనపడడంతో అప్లై చేయడం, అర్హత స్యాధించడమే కాదు, ఉద్యోగంలో చేరి పదమూడేళ్లు అయ్యింది. పండగల సమయంలో సొంత ఊళ్లకు వెళ్లేవారితో బస్టాండ్లు రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం విజయవాడ బస్టాండ్‌లో డ్యూటీ చేస్తున్నాను. పిల్లలను, వృద్ధులను అలెర్ట్ చేయడం, ఎవరూ ప్రమాదాల బారిన పడకుండా, వారు సురక్షితంగా వెళ్లేలా.. ట్రావెల్ ఎస్కార్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. రోజుకు ఎనిమిది గంటల డ్యూటీ. వీటి తర్వాత ప్రభుత్వ కార్యక్రమాలని, ఊరేగింపు, సభలు.. వంటి సమయాల్లోనూ మా విధులు ఉంటాయి. రద్దీని తట్టుకుంటూ జనాల రక్షణ కోసం మేం నిలబడాలి. షిఫ్టుల వారీగా చేసే ఈ పనిలో సవాళ్ల కన్నా, జీవితం నేర్పిన పాఠాలు, వాటి నుంచి అందిన శక్తి అత్యుత్తమైనదిగా భావిస్తాను' అంటుంది.

### 9. పరిశీలనతోనే మెకానిక్ పనులు

మోత్కూరు పట్టణానికి చెందిన పెద్ది మంగమ్మ, కృష్ణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. భర్త కృష్ణ గత 40 సంవత్సరాల నుంచి విద్యుత్ మోటార్ మెకానిక్ షాపు నిర్వహిస్తున్న ఉపాధి పొందుతున్నాడు. కృష్ణ వద్ద మోటార్ మెకానిక్ నేర్చుకున్న పలువురు యువకులు బయటకు వెళ్లి సొంతంగా పనులు చేసుకుంటున్నారు. దీంతో షాపు నిర్వహణ భారం భర్తపై పడుతున్న తీరును గమనించింది. భర్తకు మెకానిక్ పనులను రోజూ పరిశీలిస్తూ ఉండేది. చిన్న చిన్న మోటారు మెకానిక్ పనులు చేస్తూ చేదోడు వాదోడుగా ఉండేది. 'విద్యుత్ మోటార్ల రీవైండింగ్, స్టాటర్ల స్యాండ్లు పనులు జాగ్రత్తగా చూస్తు నేర్చుకున్నాను. రోజురోజుకు టెక్నాలజీ పెరగడంతో సబ్‌మెర్సిబుల్ మోటార్ల వినియోగం ఎక్కువ కావడం అయ్యింది. దీంతో సబ్‌మెర్సిబుల్ మోటర్ల మెకానిజం కూడా నేర్చుకున్నాను. ఫ్యాన్లు, స్టాటర్లు, కాలిపోయిన బాగాలను వైండింగ్‌లను ఇప్పి, తిరిగి రీ వైండింగ్ చేయడం, క్లీనింగ్ చేసి పేపర్ సెట్ చేసేదాన్ని. ఇలా విద్యుత్ మోటార్ల రీవైండింగ్ .. పనులలో మంచి నైపుణ్యం వచ్చింది. దీంతో 20 ఏళ్లుగా మోటార్ మెకానిక్ పనులు సులువుగా నిర్వహిస్తున్నాను. మావారికి పని భారం తగ్గింది. ఆదాయం పెరిగింది. పిల్లలను మంచిగా చదివించుకున్నాం. మా అబ్బాయి పోలీస్ కానిస్టేబుల్, ఒక కూతురు నర్సు, మరో కూతురు టీచర్‌గా పనిచేస్తూ గౌరవంగా జీవిస్తున్నారు. ఇదంతా పని నేర్చుకొని, కుటుంబానికి అండగా నిలవడం వల్లనే. నాకెందుకు అనుకుంటే ఈ రోజు ఈ విధంగా ఉండేవాళ్లం కాదు' అని తెలిపింది మంగమ్మ.

# అడవికి ఊతం.. జైకా రుణం

## రాష్ట్ర అటవీశాఖ సమగ్రాభివృద్ధికి రూ.1,270 కోట్ల సాఫ్ట్ లోన్లు

## ఐదేళ్ల కాలానికి గాను డిసెంబర్ నుంచి అందుబాటులోకి..

## ఆరు సర్క్యూట్లలో రూ.495 కోట్ల వ్యయంతో ఎకో టూరిజం ప్రాజెక్టులు

## అమ్రాబాద్, కవ్వాల్‌లలో రెండు టైగర్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లు

హైదరాబాద్: తెలంగాణ అటవీశాఖ సమగ్రాభివృద్ధికి సంబంధించి జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా)నుంచి ఐదేళ్ల కాలానికి గాను రూ.1,270 కోట్ల విలువైన సాఫ్ట్ లోన్లు (అతి తక్కువ వడ్డీ లేదా వడ్డీ రహిత) ఈ ఏడాది డిసెంబర్‌లో అందుబాటులోకి రానున్నట్లు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, అటవీ దళాల అధిపతి (పీసీసీఎఫ్--హెచ్‌వోఎఫ్ఎఫ్) వినయ్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో అటవీ రంగ ఆధునీకరణ, పర్యావరణ సమతుల్యత పరిరక్షణలో ఈ అంతర్జాతీయ సహాయం ఎంతో కీలకమని తెలిపారు. ఇందులో భాగంగా ఎకో టూరిజం అభివృద్ధి, టైగర్ రిజర్వ్‌ల బలోపేతం, వన్యప్రాణి సంరక్షణ, పట్టణ అటవీ అభివృద్ధి, క్షీణించిన అడవుల పునరుద్ధరణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ వంటి కీలక పనులపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తామని పేర్కొన్నారు. 'సాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అటవీ శాఖకు సంబంధించిన పలు ప్రాధాన్యత అంశాలను వినయ్‌కుమార్ వివరించారు.

### ఎకో టూరిజం

రాష్ట్రంలోని ఆరు సర్క్యూట్లలో చేపడుతున్న ఎకో టూరిజం (ప్రకృతి, పర్యావరణం, వన్యప్రాణులకు హాని కలిగించని పర్యాటకం) ప్రాజెక్టులు వచ్చే అయిదేళ్లలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయి. మొత్తం రూ.495 కోట్ల వ్యయంతో పనులు చేపడుతుండగా, వీటికి సంబంధించి మంజూర్లు కూడా లభించాయి. అంతేకాకుండా అటవీశాఖ, అటవీ, పర్యాటకాభివృద్ధి సంస్థలు ఇతర విభాగాలతో కలిసి సంయుక్తంగా రూ.900 కోట్ల విలువైన 'షెల్ఫ్ ఆఫ్ వర్క్స్' (వివిధ రకాల పనులు) చేపడుతున్నాం.

### కవ్వాల్‌లో పులుల సంరక్షణ

కవ్వాల్ పులుల సంరక్షణకు మంచి అవకాశాలున్న ప్రాంతం. అడవులు బాగున్నంత మాత్రాన అక్కడ పులులు స్థిరంగా నివసిస్తాయని చెప్పలేం. సరిపడా ఆహార జంతువులు, సురక్షితమైన సంతానోత్పత్తి ప్రాంతాలు, అడవుల మధ్య అనుసంధానం, వేట నిరోధక చర్యలు అవసరం. 2027 మార్చి కల్లా ఒక మగ, రెండు ఆడ పులుల జతతో కూడిన మొదటి బ్యాచ్ మహారాష్ట్ర నుంచి కవ్వాల్‌కు చేరే అవకాశాలున్నాయి. కవ్వాల్‌కు పులులను తీసుకురావడం మాత్రమే కాదు.. అవి అక్కడ మనుగడ సాగించి, సంతానోత్పత్తి చేసి, శాశ్వత జనాభాగా ఎదిగేలా చూడటమే మా లక్ష్యం.

### మనుషులు-- వన్యప్రాణుల ఘర్షణ

రైతుల జీవనోపాధిని కాపాడుతూనే వన్యప్రాణులను రక్షించడమనేది చాలా క్లిష్టమైన అంశం. మనుషుల ప్రాణాలు, వన్యప్రాణుల మనుగడ రెండూ ముఖ్యమే. జంతువుల కదలికలను పర్యవేక్షించడం, ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం, వేగంగా స్పందించే బృందాలను సిద్ధంగా ఉంచడం, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేయడం ద్వారా ఘర్షణలను తగ్గించవచ్చు. వన్యప్రాణులతో నష్టపోయిన రైతులకు తక్షణమే ఆర్థిక సాయం అందాలి. పంటలు, పశువులకు నష్టం జరిగినప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్స్‌గ్రేషియా సకాలంలో అందాలి. అడవుల్లో ఆహారం, నీరు, సురక్షిత సంచార మార్గాలు మెరుగుపడితే జంతువులు జనావాసాల్లోకి వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

### టైగర్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రతిపాదన

రాష్ట్రంలో నక్సలైట్ల బెడద పూర్తిగా తొలగిపోయినందున..త్వరలోనే ఆ కార్యకలాపాల్లో నిష్ణాతులైన 'గ్రేహౌండ్స్'కు చెందిన రెండు బృందాలను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలో 'టైగర్ ప్రొటెక్షన్ ఫోర్స్'ల రూపంలో నియమించాలని చూస్తున్నాం. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు పంపించిన ప్రతిపాదనలపై సానుకూల స్పందన లభించింది.

### అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పులులు

అమ్రాబాద్‌లో పులుల సంరక్షణ, సంఖ్య పెరగడం అనేది ఒక్క అధికారి లేదా ఒక్క ఏడాదిలో సాధించిన విజయం కాదు. ఎన్నో ఏళ్లుగా సాగుతున్న సమష్టి కృషి ఫలితం. పులుల సంరక్షణ అంటే ప్రధానంగా వాటి ఆవాసాలను కాపాడటమే. అడవులు ఆరోగ్యంగా ఉండటం, పులులకు సరిపడా ఆహారంగా ఉపయోగపడే జంతువులు ఉండటం, నీటి లభ్యత, వేట నిరోధక చర్యలు, మానవ సంచారం వల్ల కలిగే ఇబ్బందుల తగ్గింపు కీలకం. చెంచు గిరిజనుల భాగస్వామ్యం కూడా ముఖ్యమైనది.

### రాష్ట్ర పక్షి పాలపిట్ట పరిరక్షణ

తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్ట వేగంగా అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో, ఇతర చోట్ల కలిసి రెండువేల పిట్టలు మాత్రమే ఇప్పుడు మిగిలాయి. వీటి పరిరక్షణలో భాగంగా.. కొత్త సంతానాన్ని లేదా జాతులను ఉత్పత్తి చేసేందుకు (బ్రీడింగ్) డెహ్రాడూన్‌లోని వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ)కి ప్రతిపాదనలు పంపించాం. 'టైగర్ రీ ఇంట్రడక్షన్' మాదిరిగానే పాలపిట్ట పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటున్నాం.

### అక్రమ విద్యుదీకరణ, వన్యప్రాణుల వేట

కంచెలకు అక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం వన్యప్రాణులకే కాదు.. రైతులు, గ్రామస్తులు, అటవీ సిబ్బందికి కూడా ప్రాణాంతకమైన ముప్పు. పోలీసులు, విద్యుత్ శాఖతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, నిఘా పెంచడం, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెడుతున్నాం.

### అటవీ సిబ్బందికి ఆయుధాలు

అటవీశాఖ ఉద్యోగులు, సిబ్బందిపై జరిగే దాడులు మా శాఖపై జరిగే దాడిగానే పరిగణిస్తాం. గత ఐదేళ్లలో 50కి పైగా దాడుల్లో 65 మంది గాయపడ్డారు. ఇద్దరు చనిపోయారు. అటవీ సంపద, వన్యప్రాణులను కాపాడే ఫారెస్ట్ గార్డులకు తగిన భద్రత, శిక్షణ, పరికరాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. ఈ నేపథ్యంలో ఇతర యూనిఫామ్ సర్వీసెస్ మాదిరిగానే ఆయుధాలు, అవసరమైన సామాగ్రి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాం.

### సిబ్బంది కొరత

అటవీ రక్షణకు మానవ వనరులే వెన్నెముక. డ్రోన్లు, కెమెరా ట్రాప్‌లు, ఉపగ్రహ నిఘా వంటి ఆధునిక సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా.. క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేసే ఫారెస్ట్ గార్డుకు ప్రత్యామ్నాయం లేదు. ప్రస్తుతం సిబ్బంది కొరత వల్ల గస్తీ, వన్యప్రాణుల పర్యవేక్షణ, అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితులకు స్పందించడం వంటి పనులపై ప్రభావం పడుతోంది. ముఖ్యంగా సమస్యాత్మక, సున్నితమైన అటవీ ప్రాంతాల్లో తగినంత మంది సిబ్బందిని నియమించాలి. 1,516 మంది సిబ్బంది నియామకానికి ప్రభుత్వ ఆమోదం లభించింది.

### అటవీ భూముల ఆక్రమణల నిరోధం

అటవీ భూములు కోల్పోతే వాటిని తిరిగి పునరుద్ధరించడం చాలా కష్టం. అందుకే ఆక్రమణలను అరికట్టడం అత్యంత ముఖ్యం. అటవీ సరిహద్దుల గుర్తింపు, డిజిటల్ భూ రికార్డులు, జీఐఎస్ ఆధారిత మ్యాపింగ్, క్షేత్రస్థాయి నిఘాను బలోపేతం చేయాలి.

### పీసీసీఎఫ్‌గా ప్రాధాన్యాలు

అటవీ శాఖను మరింత జవాబుదారీగా, పారదర్శకంగా, క్షేత్రస్థాయికి చేరువగా తీర్చిదిద్దడం నా మొదటి ప్రాధాన్యం. శాస్త్రీయ పద్ధతుల్లో వన్యప్రాణుల సంరక్షణ, స్థానిక ప్రజల భాగస్వామ్యం, అమ్రాబాద్ పులుల అభయారణ్యం మరింత బలోపేతం, కవ్వాల్ అటవీ ప్రాంతాన్ని పులుల స్థిర నివాసానికి అనువుగా తీర్చిదిద్దడం, వన్యప్రాణుల సంచార మార్గాలను కాపాడటం, అరుదైన జీవజాతుల సంరక్షణ, ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి పెడతా.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
అనంతపురం జిల్లా - శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 22 - అక్టోబర్ - 2026

# రాప్తాడులో ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఓ.ఆనంద్

**నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూడాలి**

**కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించాలి**

**భద్రతా ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**




అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్, నోటీసు బోర్డు ఏర్పాటు, సీసీటీవీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించాలన్నారు. దాఖలైన నామినేషన్లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. నామినేషన్ల చివరి రోజు చివరి సమయంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, పోలీసులను ఎన్నికల ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఏడీఏ, ఎన్నికల అధికారి రవి, తహసీల్దార్ చెన్నకేశవులు, ఎన్నికల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్‌లో జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఓ.ఆనంద్**

**జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ**

**నామినేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా  ఫిర్యాదులపై నిబంధనల ప్రకారం చర్యలు**



అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): అనంతపురం జిల్లా పరిషత్‌లో జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన పూర్తయ్యాయని, బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ వివరించారు. ఉపసంహరణల అనంతరం తుది అభ్యర్థుల జాబితా ఆధారంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రారంభిస్తామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సుమారు 1,900 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు తొలి విడత శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రెండో విడత శిక్షణను అక్టోబర్ 25న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## నామినేషన్ కేంద్రాల్లో పటిష్ట భద్రత

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరో మూడు కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసు కంట్రోల్ రూమ్, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించినట్లు తెలిపారు.

## ఫిర్యాదులపై నిబంధనల ప్రకారం చర్యలు

తాడిపత్రి నుంచి వచ్చిన ఫిర్యాదుపై రిటర్నింగ్ అధికారి నుంచి నివేదిక కోరినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అవసరమైన చోట ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించారు. నామినేషన్ల పరిశీలన సమయంలో అభ్యంతరాలు లేదా తప్పులు గుర్తిస్తే నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారులు నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. అంతకుముందు జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా పరిషత్‌లో జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# సీఐఐ ప్రాంతీయ సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

**అక్టోబర్ 23న అనంతపురం జేఎన్టీయూలో సదస్సు**

**అన్ని ఏర్పాట్లు రేపటిలోగా పూర్తి చేయాలి**

**పెట్టుబడుల ఆకర్షణే సదస్సు ప్రధాన లక్ష్యం**



అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): ఈనెల 23న అనంతపురం జేఎన్టీయూలో నిర్వహించనున్న సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్--2026 ప్రాంతీయ సదస్సు ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బుధవారం పరిశీలించారు. జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించి, పలు సూచనలు చేశారు. అనంతరం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ గురువారంలోగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్టీఆర్ ఆడిటోరియం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో వసతులు, రిజిస్ట్రేషన్, సీటింగ్ ఏర్పాట్లు, ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్, లైవ్ స్ట్రీమింగ్, భోజన వసతి, మీడియా సమావేశం, లైటింగ్, సౌండ్ సిస్టమ్, పార్కింగ్, పోలీసు భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, అనంతపురం ఆర్డీఓ ప్రేమాంథ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసీ జెడ్ఎం నాగ కుమార్, డీఐపీఆర్ఓ బాలకొండయ్య, ఈడీబీ రామకృష్ణ, ఇతర శాఖల అధికారులు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిగా విధుల్లో పునరంకితం కావాలి

**అనంతపురం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**

**అమర పోలీసులకు నివాళులర్పించిన ఐజీపీ డాక్టర్ షెముషి, ఎస్పీ పి.జగదీష్**

**పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ  ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల లక్ష్యం**

అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): పోలీసు అమరవీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో పునరంకితం కావాలని అనంతపురం రేంజ్ ఐజీపీ డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఐజీపీ డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సుయష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించిన అధికారులు, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.






అమరవీరుల సేవలు మరువలేనివి



## దేశ అంతర్గత భద్రతలో పోలీసుల పాత్ర కీలకం

శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఐజీపీ డాక్టర్ షెముషి తెలిపారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ.. 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో చైనా దళాలతో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసుల స్మారకంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 31 వరకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బవిద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన కల్పించడం, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి చర్యలు తీసుకోవడం, ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, నేరాల కట్టడి, ఫ్యాక్షన్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100, సైబర్ సెల్, శక్తి యాప్ ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడుతూ 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణత్యాగం చేశారని, వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒకరు ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ కారణాలతో మరణించిన 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులకు నివాళు లర్పించారు.

## పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, కారుణ్య నియామకాలు దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## అమరవీరుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ

పోలీసు అమరవీరుల కుటుంబాలు అధైర్యపడవద్దని, ఏవైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఐజీపీ, ఎస్పీలు సూచించారు. అనంతరం మరణించిన పోలీసు సిబ్బంది, హోంగార్డుల కుటుంబాలకు, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు కలిపి మొత్తం రూ.1.50 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం, ఇలియాస్ బాషా, ఏఎస్పీ అశ్విన్ మణిదీప్, డీఎస్పీ పి.కరుణాకరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనంతపురంలో ఈనెల 23న సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2026 ప్రాంతీయ సదస్సు

**పారిశ్రామిక పెట్టుబడులు, అభివృద్ధికి ప్రాధాన్యం**

**జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ముమ్మరంగా ఏర్పాట్లు**

**ఏరోస్పేస్, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై చర్చలు**

**పెట్టుబడి ఒప్పందాలు, కీలక ప్రాజెక్టులకు శ్రీకారం**

అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ఈనెల 23న అనంతపురంలో సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్--2026 ప్రాంతీయ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఇందుకోసం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి నింపడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్ ఆడిటోరియం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అతిథి గృహాల్లో ఏర్పాట్లను అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.




## ప్రధాన రంగాలపై ప్రత్యేక దృష్టి

అక్టోబర్ 7 నుంచి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు నగరాల్లో ఇప్పటికే సదస్సులు జరిగాయి. అక్టోబర్ 23న అనంతపురంలో ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధన రంగాలపై చర్చించనున్నారు. అక్టోబర్ 26న తిరుపతిలో పర్యాటకం, ఆతిథ్య రంగం, ఎలక్ట్రానిక్స్ తయారీ, సెమీకండక్టర్లు, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, ఆటోమోటివ్, అంతరిక్షం, ఫుట్‌వేర్ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రాంతీయ సదస్సుల్లోనే పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు.

## సదస్సు షెడ్యూల్

ఈనెల 23న ఉదయం 10.30 గంటలకు ఏపీ పెవిలియన్, ఎంఎస్ఎంఈ, టెక్నాలజీ, ఉత్పత్తుల ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. ఉదయం 11.15 గంటలకు ప్రారంభోత్సవం, స్వాగత ప్రసంగం, ప్రారంభ సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు పెట్టుబడి భాగస్వామ్యాలకు సంబంధించి అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయి. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు భోజనం, పారిశ్రామికవేత్తల మధ్య పరస్పర చర్చలు నిర్వహించనున్నారు. సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. రాజ్యంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ఈ ప్రాంతీయ సదస్సు కీలకంగా నిలవనుంది.

# పీఓ, ఏపీఓలు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**నిబంధనలు ఉల్లంఘించినా, పక్షపాతంగా వ్యవహరించినా కఠిన చర్యలు  పోలింగ్ ప్రారంభం నుంచి సీలింగ్ వరకు అధికారులదే పూర్తి బాధ్యత  పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం**

అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏపీఓలు) ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు.



నిబంధనలు ఉల్లంఘించినా, పక్షపాత ధోరణితో వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం అనంతపురం నగరంలోని జాతీయ రహదారిపై ఉన్న నీలం సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల




విధులు చట్టబద్ధమైనవని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ నిర్దేశిత సమయానికి హాజరుకావాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారమే విధులు నిర్వహించాలని, వ్యక్తిగత అభిప్రాయాలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తై సీలింగ్ జరిగే వరకు పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి కార్యకలాపానికి పీఓలదే పూర్తి బాధ్యత అని తెలిపారు. పోలీసు, రెవెన్యూ సిబ్బంది, ఇతర సిబ్బంది సహకారంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. నిజమైన అనారోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడే ఎన్నికల విధుల నుంచి మినహాయింపును పరిశీలిస్తామని, సాధారణ కారణాలతో మినహాయింపులు కోరవద్దని సూచించారు. పీఓలు హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదివి, ప్రతి ప్రక్రియపై ముందుగానే అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓటు హక్కు ఉన్న మున్సిపాలిటీలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తామని, ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్, రిటైర్డ్ ఎస్‌డీసీ గోవిందరాజులు ఎన్నికల విధుల్లో చేయాల్సిన, చేయకూడని పనులపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ ఆనంద్, జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్ భార్గవ్, డీఈఓ అయూబ్ హుస్సేన్, నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**పేషెంట్లకు మందుల కొరత లేకుండా చూడాలి**

అనంతపురం, అక్టోబర్ 21: (మహి న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారని, వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అత్యవసర కేసుల్లో మానవత్వంతో స్పందించి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని, డస్ట్‌బిన్లలోని చెత్తను క్రమం తప్పకుండా తొలగించాలని సూచించారు. రోగులకు తాగునీటి సమస్య లేకుండా



ఆర్వో ప్లాంట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. మందుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం సరఫరా చేసిన మందుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, 24 గంటల పాటు పనిచేసేలా చూడాలన్నారు. సుమారు 2 వేల మంది సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో భద్రతా సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని, ముఖ్యంగా మార్చురీ వద్ద భద్రత కల్పించాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఆపరేషన్ థియేటర్లలో లైటింగ్, ఏసీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో జనరేటర్ సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. గత సమావేశానికి సంబంధించిన అజెండాతో పాటు పలు అంశాలపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జీజీహెచ్ సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT.15-603/1, RAJU ROAD, KAMAL NAGAR, ANANTHAPURAMU, ANDHRA PRADESH - 515001.PRINTED AT VSAR PUBLICATIONS 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL.. RNI NO : APTEL/26/A7631. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# గుంటూరు, తెనాలిలో ఈ నెల 28న పోలింగ్ సందర్భంగా స్థానిక సెలవు

ప్రభుత్వ, స్థానిక సంస్థల కార్యాలయాలకు సెలవు

ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉద్యోగులకు అవకాశం

అక్టోబర్ 27, 28, 30 తేదీల్లో పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల భవనాలకు సెలవు



గుంటూరు, అక్టోబర్ 21: (మహి న్యూస్): గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి పురపాలక సంఘం పరిధిలో ఈ నెల 28న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం--1881 పరిధిలోకి వచ్చే సంస్థలకు కూడా ఈ సెలవు వర్తిస్తుందని వెల్లడించారు. పోలింగ్‌కు ముందు రోజు అక్టోబర్ 27, పోలింగ్ రోజు అక్టోబర్ 28, ఓట్ల లెక్కింపు రోజు అక్టోబర్ 30 తేదీల్లో పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర భవనాలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోలీసు అమరవీరులకు ఘన నివాళులు

ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

అమరవీరుల సేవలు చిరస్మరణీయం

కార్యక్రమంలో పాల్గొన్న 350 మంది సిబ్బంది




గుంటూరు, అక్టోబర్ 21: (మహి న్యూస్): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. హోం ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీ కుమార్ విశ్వజిత్ ఐపీఎస్, ఐజీ బి.వి. రామిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన క్రీడాకారులు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు మల్లికార్జునరావు, టి.కె. చారి, కె. రమేష్, ఎస్. ఈశ్వరరావుతో పాటు ఇతర అధికారులు, 350 మంది సిబ్బంది పాల్గొన్నారు.





# పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయం

శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసులు

అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం కావాలి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అమరవీరులకు నివాళులు



పల్నాడు, అక్టోబర్ 21: (మహి న్యూస్): పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఎస్పీ జగదీశ్ పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుని నివాళులర్పించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత కోసం ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.





# స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలి

సీసీ కెమెరాలు, వీడియో చిత్రీకరణ ఏర్పాటు చేయాలి

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రెండంచెల భద్రత కల్పించాలి

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల



పల్నాడు, అక్టోబర్ 21: (మహి న్యూస్): స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులను ఆదేశించారు. స్థానిక ఏ.ఎం. రెడ్డి కాలేజీ, జేఎన్‌టీయూలో ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వీడియో చిత్రీకరణ చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచే ప్రతి బ్యాలెట్ బాక్స్‌కు నంబర్‌తో మార్కింగ్ చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల సంఖ్యకు అనుగుణంగా టేబుళ్లు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, వీడియో చిత్రీకరణ ఏర్పాటు చేసి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.



# మొదటిరోజు రెండు ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు





కారంపూడి అక్టోబర్ 21: (మహీ న్యూస్): కారంపూడి మండలంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. దీంతో భారీ బందోబస్తుతో స్థానిక ఎంపీటీసీ ఎన్నికల్లో మొదటి రోజు టిడిపి తరఫున రెండు నామినేషన్లు దాఖలు అయినవి.మొదటి ఎంపిటిసి నామినేషన్ చిన్నకొదమండ్ల గ్రామానికి చెందిన గురుమెల్ల సౌజన్య(27), చిన్నగార్లపాడు ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేశారు.రెండో నామినేషన్ చింతపల్లి గ్రామానికి చెందిన గమిడీ శ్రీనివాసరావు(45) చింతపల్లి ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి కేవీఎన్ ఉపేంద్ర కుమార్ రెండు నామినేషన్ పత్రాలను అందుకున్నారు. కారంపూడి మండలంలో 144 సెక్షన్ అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తును సిఐ భాస్కరరావు,ఎస్సై వాసు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కట్ట నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ బాబురావు, పలువురు అధికారులు వున్నారు.

# శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

బాధితులకు భరోసాగా పోలీసు శాఖ పనిచేయాలి

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఉపేక్షించవద్దు

సైబర్ నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతికత వినియోగించాలి

పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం: సీఎం చంద్రబాబు

మంగళగిరి, అక్టోబర్ 21: (మహి న్యూస్): శాంతిభద్రతల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.



నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, బాధితులకు భరోసా కలగాలని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కల్పించాలని పోలీసు శాఖకు సూచించారు. బుధవారం మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొని విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పోలీసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా అని పేర్కొన్నారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, ఆలయాల వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందించిన సేవలను అభినందించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లో చైనా సైనికుల దాడిని ఎదుర్కొంటూ పది మంది పోలీసులు



ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

## శాంతిభద్రతలతోనే పెట్టుబడులు

శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని సీఎం తెలిపారు. భద్రతపై నమ్మకం ఉన్న ప్రాంతాలకే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటై ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యాక్షన్, నక్సలిజం, మత కలహాల నియంత్రణలో పోలీసులు గతంలో ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. పోలీసులు ధైర్యంతోపాటు మానవత్వంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సానుభూతితో విని, గౌరవంగా వ్యవహరించి సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించకూడదని, రౌడీయిజం, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత

సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, లింకులు, సందేశాల ద్వారా ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. నేరాలను ఛేదించడమే కాకుండా, అవి జరగకుండా నివారించడమే అత్యుత్తమ పోలీసింగ్ అని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, డేటా విశ్లేషణ, డ్రోన్లు, కృత్రిమ మేధ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటే నేరస్థులు భయపడే పరిస్థితి కల్పించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపాలని సూచించారు.

## అమరవీరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని సీఎం సూచించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పోలీసుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే అమరవీరులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు అమరవీరుల




స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ పుస్తకాలను ఆవిష్కరించి, పోలీసు సంస్మరణ నిధికి సీఎం విరాళం అందించారు. పోలీసు శాఖకు చెందిన వివిధ విభాగాల ప్రదర్శనను తిలకించి ఆధునిక ఆయుధాలు, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ పరికరాల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఘన నివాళులు

అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం కావాలి

అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలవాలి: హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, అక్టోబర్ 21: (మహి న్యూస్): దేశ సరిహద్దుల రక్షణతో పాటు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని ఏపీ ఎస్పీ ఆరో బెటాలియన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన పది మంది సిబ్బంది చైనా సైనికుల ఆకస్మిక దాడిని ధైర్యంగా ఎదుర్కొని ప్రాణాలు అర్పించారని హోంమంత్రి గుర్తుచేశారు. వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ రక్షణకు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధి నిర్వహణలో అమరులైన





పోలీసుల ధైర్యసాహసాలు, నిబద్ధత, అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని చట్ట పరిరక్షణ, శాంతిభద్రతల నిర్వహణలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై అమరవీరులకు నివాళులర్పించినందుకు హోంమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడటంతో పాటు ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఆంధ్రప్రదేశ్ పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమం, హక్కులు, భవిష్యత్తు భద్రతకు పోలీసు శాఖ అవసరమైన సహాయసహకారాలు అందించాలని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది ప్రజల రక్షణకు



ప్రాధాన్యతనిస్తూ చట్టాన్ని గౌరవించి, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచించారు. అమరవీరుల త్యాగాలను ఒక రోజుకే పరిమితం చేయకుండా వారి ఆశయాలను నిత్యం గుర్తుంచుకోవాలని, వారి కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా నిజమైన గౌరవం చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "అమరులు వారు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, శాంతిభద్రతల ఏడీజీ మధుసూదన్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల పరిశీలకుడు కన్నబాబు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కన్నబాబు, కలెక్టర్ కృతిక శుక్ల

ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

నామినేషన్ కేంద్రాలపై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

పల్నాడు, అక్టోబర్ 21: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకుడు కన్నబాబు అధికారులకు సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ



నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకుడు కన్నబాబు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్లతో కలిసి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ తీరును తనిఖీ చేసి ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తయిందని, నామినేషన్ల పరిశీలన కూడా ముగిసిందని తెలిపారు. నాలుగు మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని, ఉపసంహరణల అనంతరం తుది అభ్యర్థుల జాబితా ఆధారంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందని, జిల్లాలో అన్ని చోట్లా ప్రశాంత వాతావరణం నెలకొందని చెప్పారు. నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీస్ కంట్రోల్ రూమ్, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించినట్లు వివరించారు. రాబోయే రెండు మూడు రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. డీఐపీఆర్ఓ, పల్నాడు ద్వారా జారీ.

# పల్నాడు జిల్లాలో ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

జెడ్పీటీసీ స్థానాలకు తొలి రోజు 9 నామినేషన్లు

పల్నాడు, అక్టోబర్ 21: (మహి న్యూస్): పల్నాడు జిల్లాలో స్థానిక సంస్థల ప్రాదేశిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీహర్ష అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. తొలి రోజు జెడ్పీటీసీ స్థానాలకు 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీహర్ష తెలిపారు.

## నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ కేంద్రాల్లో




అధికారులు ఏర్పాట్లు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల కోసం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ స్థానాలకు ఆయా మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు కల్పించారు.

## తొలి రోజు నామినేషన్ల వివరాలు

జిల్లాలో మొత్తం 28 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, తొలి రోజు 9 నామినేషన్లు దాఖలయ్యాయి. తతఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా జాయింట్ కలెక్టర్, జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీహర్ష ఆధ్వర్యంలో అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT 1/702, BEHIND BHARAT PETROL PUMP, GUNTUR, A.P - 522001.PRINTED AT VSAR PUBLICATIONS178/1, ANJANEYA VAGU, KOTHAPETA,VIJAYAWADA (URBAN), N T R, A.P -520001. RNI NO : APTEL/26/A7632. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

### ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి

### అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి




తిరుపతి, అక్టోబర్ 21: (మహి న్యూస్): ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతిలోని డీఆర్డీఏ కార్యాలయం, తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ముందస్తు ఏర్పాట్లను జిల్లా పరిషత్ సీఈఓ శోభన్ బాబుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, పరిపాలనా సన్నద్ధత, రికార్డుల నిర్వహణ, ఎన్నికల విధులకు అవసరమైన సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ సజావుగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రమణ ప్రసాద్, డీఆర్డీఏ అధికారులు, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులు గంగాభవాని, సుస్మిత, తిరుపతి రూరల్ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిత్తూరు జిల్లాలో విస్తృత తనిఖీలు

### అనుమానాస్పద వ్యక్తులు, బౌన్సర్ల గుర్తింపు

### -జిల్లా సరిహద్దు ప్రాంతాలకు తరలింపు





చిత్తూరు, అక్టోబర్ 21: (మహి న్యూస్): జిల్లాలో 144 సెక్షన్ అమలులో భాగంగా, స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. చిత్తూరు పట్టణంలోని గంగినేని చెరువు వద్ద బుధవారం తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులు, బౌన్సర్లను గుర్తించారు. అనంతరం వారిని జిల్లా సరిహద్దు ప్రాంతాలకు పంపించినట్లు సమాచారం.

# దసరా, దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు రాజరాజేశ్వరి దేవి అలంకరణ మరియు హోమం. చండీయాగం..

### ఉభయ దారులుగా శ్రీ ఇండస్ట్రీస్ అధినేత మమత అండ్ ఆర్ఎం ఈశ్వర్ నాయుడు...





చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం మహి న్యూస్ అక్టోబర్ 21.: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయం నందు దసరా సందర్భంగా మంగళవారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారం హోమం చండీయాగం కార్యక్రమం ఆలయ ఆవరణలో జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా శ్రీ ఇండస్ట్రీస్ అధినేత మమత అండ్ ఆర్ ఎం ఈశ్వర్ నాయుడు బొమ్మాయిపల్లి గ్రామస్తులు నిర్వహించారు. హోమం కార్యక్రమంలో అర్చకులు కలశాలు పెట్టి పూజా కార్యక్రమాలు మంగళవారం ఉదయం నిర్వహించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు ఉదయం టిఫిన్ కార్యక్రమం నిర్వహించారు. దసరా సందర్భంగా పూజా కార్యక్రమంలో బంగారుపాళ్యం కు చెందిన కళ్యాణ్, సూరి నాయుడు, మాధవ నాయుడు, మధు నాయుడు, నాగరాజు గౌడ్, బుజ్జి నాయుడు, నరేష్ నాయుడు, ఇన్చార్జి కృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొని అమ్మవారిని దర్శించుకుని హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. దసరా సందర్భంగా అమ్మవారిని దర్శించడానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పూతలపట్టు నియోజకవర్గం లో మొత్తం 38 ఎంపీటీసీ నామినేషన్లు. బంగారుపాళ్యం తవణంపల్లి మండలంలో రెండు జెడ్పిటిసి నామినేషన్లు.

చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మహీ న్యూస్ అక్టోబర్ 21.:

1. బంగారుపాలెం మండలం
12 ఎంపీటీసీ స్థానాలకు టిడిపి పార్టీకి 17 నామినేషన్లు
జనసేన 2 నామినేషన్లు
2. పూతలపట్టు మండలం
తెలుగుదేశం పార్టీ 1 నామినేషన్
3. తవణంపల్లి మండలం
తెలుగుదేశం పార్టీ 9 నామినేషన్లు
టిడిపి మూడు,వైసిపి ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి
4. ఐరాల మండలం
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక నామినేషన్
5. యాదమరి మండలం
తెలుగుదేశం పార్టీకి 7 నామినేషన్లు
జనసేన పార్టీకి ఒక్క నామినేషన్




జడ్పిటిసి కి తెలుగుదేశం పార్టీ తరపున ఒక నామినేషన్, జనసేన పార్టీ తరపున ఒక నామినేషన్ దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు పోలీసుల సేవలు ఆదర్శనీయం

### శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి: కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

### ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే అమరవీరులకు నిజమైన నివాళి: ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు




తిరుపతి, అక్టోబర్ 21: (మహి న్యూస్): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం--2026 సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పాల్గొని అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, అమరవీరుల గౌరవార్థం స్మృతి పరేడ్ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దేశవ్యాప్తంగా 154 మంది పోలీసు అమరవీరుల వివరాలను అదనపు ఎస్పీ ఏ. శ్రీనివాసులు చదివి వినిపించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తొలి స్పందన వ్యవస్థగా పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా దళాల దాడిలో అమరులైన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీసు విధి కేవలం ఉద్యోగ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భద్రత కోసం నిరంతరం అంకితభావంతో చేసే ప్రజాసేవ అని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు వ్యక్తిగత జీవితాలను, కుటుంబ వేడుకలను సైతం పక్కనపెట్టి విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు అండగా నిలవడం సమాజ బాధ్యత అని అన్నారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నిబద్ధత, నిజాయితీ, మానవీయ దృక్పథంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ, అదనపు ఎస్పీలు శ్రీనివాసులు, రవి మనోహరాచారి, ఐ. రామకృష్ణ, శ్రీనివాసరావు, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థులకు నామినేషన్లకు అవకాశం కల్పించాలి

### నామినేషన్లు అడ్డుకున్నారన్న ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు ఇవ్వాలి

### అవసరమైతే ఒకటి లేదా రెండు రోజుల అదనపు గడువుపై నిర్ణయం

### ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికంగా వ్యవహరించాలి: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ




తిరుపతి, అక్టోబర్ 21: (మహి న్యూస్): సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం కోల్పోయిన, తగిన భద్రత లేక నామినేషన్లు సమర్పించలేకపోయిన అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అందిన ఫిర్యాదులపై తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి తిరుపతి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ, డీఆర్వో జి. నరసింహులు తదితరులు పాల్గొన్నారు. నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారన్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, విశ్వసనీయ ఆధారాలతో కూడిన సమగ్ర నివేదికలను అదే రోజు సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. 19 పురపాలక సంఘాలకు సంబంధించి అందిన ఫిర్యాదుల్లోని అంశాలను పరిశీలించి, సంబంధిత ఆధారాలతో వాస్తవాలను నిర్ధారించాలని తెలిపారు. నామినేషన్ల దాఖలుకు అదనంగా ఒకటి లేదా రెండు రోజుల సమయం కల్పించే అవకాశం ఉందని, అయితే ఈ వెసులుబాటు అధికారికంగా ఫిర్యాదు చేసిన అర్హులైన అభ్యర్థులకు మాత్రమే వర్తించేలా పరిశీలించనున్నట్లు స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాలు, సంబంధిత పోలీస్ స్టేషన్లు, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారుల నుంచి అవసరమైన సమాచారం, ఆధారాలను సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై సందేహాలు ఉంటే న్యాయ సలహా తీసుకుని తదుపరి మార్గదర్శకాలు జారీ చేస్తామని కమిషనర్ తెలిపారు. కోర్టు ఉత్తర్వులను పరిశీలించిన అనంతరం మరింత స్పష్టత ఇస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు సూచించారు. ఎస్పీలు తమ పరిధిలో పరిస్థితులను సమీక్షించి, అవసరమైన పోలీసు బలగాల మోహరింపునకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ముందస్తు అరెస్టులు, ఇతర నిరోధక చర్యలు చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా ఉండాలని, ఏ అభ్యర్థి పట్ల వివక్ష చూపకూడదని స్పష్టం చేశారు. అధికారులు సమర్పించే నివేదికలు, ఆధారాలను పరిశీలించిన అనంతరం ఏ పట్టణ స్థానిక సంస్థల్లో నామినేషన్ల దాఖలుకు అదనపు సమయం ఇవ్వాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.







# పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

### పోలింగ్ సిబ్బంది విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### బ్యాలెట్ బాక్సుల భద్రత, సీలింగ్ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ

### స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి: జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



తిరుపతి, అక్టోబర్ 21: (మహి న్యూస్): మున్సిపల్ సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న పోలింగ్‌ను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచించారు. బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా పీఓ డైరీని వినియోగించాలని, ఎన్నికల విధులకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల నియమావళి అమలు, ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు, ఎన్నికల సామగ్రి నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం, పోలింగ్ ప్రారంభానికి ముందు తనిఖీలు, బాక్సుల సీలింగ్, భద్రత, రవాణా, పోలింగ్ ముగిసిన అనంతరం వాటిని సంబంధిత అధికారులకు అప్పగించే విధానాలను వివరించారు. విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్‌లో జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ డూడి

### జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ

### నామినేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా

### ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలి



చిత్తూరు, అక్టోబర్ 21: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం చిత్తూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్, ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. వివిధ డివిజన్లలో నామినేషన్ల స్వీకరణ తీరును తనిఖీ చేసి ఎన్నికల అధికారులకు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని, ఉపసంహరణల అనంతరం తుది అభ్యర్థుల జాబితా ఆధారంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడటంతో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రతి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరో మూడు కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ కంట్రోల్ రూమ్, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించినట్లు వివరించారు. రాబోయే రెండు మూడు రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జీడీ నెల్లూరు, నగరి నియోజకవర్గాల్లోని ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక


## కల్లూరు అర్బన్‌లో టీడీపీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత



కర్నూలు, అక్టోబర్ 21: (మహి న్యూస్): కర్నూలు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్లూరు అర్బన్ పరిధిలోని పలు వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి బీ-ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గౌరు వెంకట రెడ్డి, యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

**బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థుల వివరాలు:**

జి. హేమలత -- 24వ వార్డు
పెరుగు పురుషోత్తం రెడ్డి -- 25వ వార్డు
జంపాల మధుసూధన్ రావు -- 27వ వార్డు
ఎస్. మహబూబ్ బి -- 33వ వార్డు
వి. శైలజ -- 36వ వార్డు
ఆర్. మరియమ్మ -- 37వ వార్డు
దాసరి శృతి -- 38వ వార్డు
నరసింహ బాబు -- 39వ వార్డు
కె. మహాలక్ష్మి -- 45వ వార్డు
వై. సోమేశ్వరి -- 46వ వార్డు



## జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**



కర్నూలు, అక్టోబర్ 21: (మహి న్యూస్): జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులకు సూచించారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, కర్నూలు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలు, వాటికి జతచేసే ధ్రువపత్రాలు, అభ్యర్థులు సమర్పించిన వివరాలు, ప్రతిపాదకుల వివరాలు, సంతకాలు, అవసరమైన ధృవీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న వివరాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలని, రిటర్నింగ్ అధికారులు నిర్దేశించిన విధానాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ పత్రాల పరిశీలనకు అవసరమైన ఫారాలు, నమూనాలు, అభ్యర్థుల వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నామినేషన్ల తేదీలు, సమయాలు, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని, సెక్యూరిటీ డిపాజిట్ల స్వీకరణ, గెజిటెడ్ అధికారి ధృవీకరణ, ప్రతిపాదకుల వివరాల నమోదు తదితర అంశాల్లో నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ నుంచి తదుపరి ఎన్నికల ప్రక్రియల వరకు ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ముందస్తు ధ్రువీకరణ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

కర్నూలు, అక్టోబర్ 21: (మహి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారం చేసే రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుంచి ముందస్తు ధ్రువీకరణ తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, రేడియో, సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఆడియో, వీడియో ప్రదర్శనలు, ఈ-పేపర్లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు తదితర మాధ్యమాల ద్వారా రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయడానికి లేదా ప్రదర్శించడానికి ముందస్తు ధ్రువీకరణ పొందాలని సూచించారు. రాజకీయ ప్రకటనలకు సంబంధించిన ధ్రువీకరణ, అనుమతుల కోసం కర్నూలు కలెక్టరేట్‌లోని సీపీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ సెల్‌ను సంప్రదించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ప్రకటనలను ప్రసారం చేయడానికి లేదా ప్రదర్శించడానికి నిర్ణయించిన తేదీకి కనీసం మూడు రోజుల ముందుగా నిర్దేశిత ప్రొఫార్మాలో ఎంసీఎంసీకి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కర్నూలులో ఓటరు స్లిప్పుల పంపిణీ ఈ నెల 26లోపు పూర్తి చేయాలి

**ప్రతి ఓటరుకు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలి**

**పంపిణీలో నిర్లక్ష్యం వహించరాదు**

**చరవాణి ద్వారా వార్డు, పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకోవచ్చు**

**అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు**



కర్నూలు, అక్టోబర్ 21: (మహి న్యూస్): కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 28న జరగనున్న పోలింగ్‌కు సంబంధించి ఓటరు స్లిప్పుల పంపిణీని ఈ నెల 26వ తేదీలోపు పూర్తి చేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. బుధవారం ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ



భవనంలో స్వర్ణ వార్డు కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఓటరు స్లిప్పుల ప్రతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఓటరుకు స్లిప్పు అందేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. స్లిప్పు పంపిణీ చేసిన తర్వాత రశీదుపై కుటుంబంలోని ఒకరి సంతకం తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లు తమ వార్డు, పోలింగ్ కేంద్రం వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమాచారం అందించాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**అమర వీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**దేశవ్యాప్తంగా వీరమరణం పొందిన 154 మంది పోలీసులకు ఘన నివాళులు**





కర్నూలు, అక్టోబర్ 21: (మహి న్యూస్): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో బుధవారం అమరవీరుల స్తూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు



ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు, సేవలు మరువలేనివని అన్నారు. అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని ఆక్సాయ్ చిన్ హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా బలగాలతో పోరాడుతూ 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా నల్లమల అటవీ ప్రాంతాల్లో



నక్సలిజం, తీవ్రవాద వ్యతిరేక పోరాటాల్లో పలువురు పోలీసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. 2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులు విధి నిర్వహణలో వీరమరణం పొందారని తెలిపారు. పండుగలు, ప్రత్యేక రోజుల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీసుల సేవలను అభినందించారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా దేశవ్యాప్తంగా వీరమరణం పొందిన 154 మంది పోలీసుల పేర్లను చదివి వినిపించారు. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరవీరులు యుడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం, కె. రాముడు కుటుంబ సభ్యులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు దుర్గప్రసాద్, రాఘవేంద్ర, ప్రసాద్, డీపీఓ ఏఓ జగన్నాథరావు, పోలీసు వెల్ఫేర్ డాక్టర్ స్రవంతి, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు

**మున్సిపల్ ఎన్నికల్లో గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల ముద్రణలో నిబంధనలు పాటించాలి**



కర్నూలు, అక్టోబర్ 21: (మహి న్యూస్): జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కూడా సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ జరగనున్న నేపథ్యంలో, నిర్ణీత సమయపాలన పాటిస్తూ అభ్యర్థులు సమర్పించే పత్రాలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించాలని తెలిపారు. రిజర్వ్‌డ్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన సందర్భాల్లో సంబంధిత నిబంధనలను అనుసరించాలని పేర్కొన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నప్పుడు తహసీల్దార్లు ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులకు నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరగకుండా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో గదుల లోపల, బయట ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, వీడియోగ్రఫీ ద్వారా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించి, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను ముద్రించి, అనంతరం మిగిలిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేపట్టాలని తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్‌ల వద్ద సీసీ కెమెరాలు, బారికేడింగ్‌తో భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు పంపించే ముందు అభ్యర్థుల పేర్లు, ఎన్నికల గుర్తులు తదితర వివరాలను రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి తప్పులు లేకుండా నిర్ధారించుకున్న తర్వాతే ముద్రణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు ప్రశంసనీయం**

**అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

**ప్రజలకు మరింత చేరువగా సేవలందించాలి**



నంద్యాల, అక్టోబర్ 21: (మహి న్యూస్): ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్, సబ్ కలెక్టర్ మనీషా, అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, ఎస్‌డీపీఓ సుస్మిత తదితర అధికారులు పాల్గొని అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు పోలీసులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రత కల్పించడం వంటి బాధ్యతలను నిర్వర్తించడంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల కట్టడి, ఎన్నికల నిర్వహణ వంటి అంశాల్లో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యలను సహనంతో విని, ఇరువర్గాల వాదనలను పరిశీలించి న్యాయబద్ధంగా స్పందించాలని తెలిపారు. పారదర్శకత, నిబద్ధత, సేవాభావంతో విధులు నిర్వహించి ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలవాలని పేర్కొన్నారు. అమరవీరుల ధైర్యసాహసాలు, అంకితభావం, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదనపు ఎస్పీ ఖాదర్ బాషా మాట్లాడుతూ 1959 అక్టోబర్‌లో లడఖ్‌లో చైనా బలగాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు ఉద్యోగం కేవలం జీవనోపాధి కాదని, బాధ్యతతో కూడిన ప్రజాసేవ అని పేర్కొన్నారు. చట్టాల అమలులో నిష్పక్షపాతంగా, ప్రజల పట్ల మానవీయ దృక్పథంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు

**స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాళ్లలో పటిష్ట భద్రత**

**సీసీ కెమెరాల నిఘా, ఎన్నికల సామగ్రి భద్రతపై ప్రత్యేక దృష్టి**

**ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల, అక్టోబర్ 21: (మహి న్యూస్): మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నంద్యాల మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సామగ్రిని భద్రపరచడం నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉండేలా చూడాలని, లైవ్ ఫీడ్ పర్యవేక్షణకు అవసరమైన సాంకేతిక ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేయాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బంది నుంచి సామగ్రి స్వీకరణ, పరిశీలన, నమోదు, క్రమబద్ధీకరణ ప్రక్రియలు సజావుగా జరిగేలా తగిన స్థలం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో ఓట్ల లెక్కింపునకు అనువైన ఏర్పాట్లు చేయడంతో పాటు, సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లకు నిబంధనల ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టేబుళ్ల మధ్య తగినంత దూరం, స్పష్టమైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సుల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, వాటి తరలింపు, స్వీకరణ, భద్రపరిచే ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి!

## దేశ రక్షణలో ప్రాణాలర్పించిన వీరులకు ఘన నివాళి అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం కమాండెంట్ కె. ఆనందరెడ్డి



లికడప జిల్లా/సిద్ధవటం, అక్టోబర్ 21, (మహి న్యూస్): దేశ రక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని భాకరాపేట 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ కె. ఆనందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం భాకరాపేటలోని 11వ పోలీసు బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ కె. ఆనందరెడ్డి పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ఈ ఏడాది అమరులైన పోలీసుల పేర్లను చదివి వినిపిస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆందోళనలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక శక్తులను నియంత్రించే క్రమంలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో సందర్భాల్లో ప్రాణాలను సైతం కోల్పోతున్నారని పేర్కొన్నారు. దేశ రక్షణలో భాగంగా అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి సేవలను భావితరాలకు తెలియజేయడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని వివరించారు. చైనా దళాలతో జరిగిన పోరాటంలో ప్రాణాలర్పించిన సీఆర్‌పీఎఫ్ సిబ్బంది త్యాగాలను గుర్తుచేస్తూ, వారి వీరోచిత పోరాటం పోలీసు బలగాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

### అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతని కమాండెంట్ కె. ఆనందరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. వారికి ఎలాంటి సహాయం అవసరమైనా అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వైద్యాధికారి డాక్టర్ సుదర్శనరెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, బెటాలియన్ సిబ్బంది, నూతనంగా నియమితులైన పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# కూటమి విజయం కోసం భవానీ అమ్మవారికి యాగం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలని ప్రార్థన



కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్ అక్టోబర్ 21: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ విజయదశమి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి నగళ్లపాటి శ్రీనివాసులు తన స్వగృహంలో భవానీ అమ్మవారికి యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు ఉష, కుమార్తెలు సాత్విక రాయల్, కీర్తిరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కూటమి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పరస్పరం సహకరించుకోవాలని ఆయన కోరారు.

# మానస దేవి ఆలయంలో ముగిసిన శరన్నవరాత్రి వేడుకలు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు



కడప జిల్లా/సిద్ధవటం, అక్టోబర్ 21, మహి న్యూస్: సిద్ధవటం మండలం కనుముపల్లి సమీపంలోని శ్రీ మానస దేవి ఆలయంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పూజారి వీరయ్య స్వామి ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ అలంకరణలతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. ఉత్సవాల్లో భాగంగా రఘువేంద్ర ఆధ్వర్యంలో లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. ధర్మకర్త సి. లక్షుమయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గాలివీడులో పకడ్బందీగా పోలీసు బందోబస్తు

గాలివీడు:అక్టోబర్ 21(మహి న్యూస్): మండలంలో స్థానిక ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గాలివీడు ఎస్సై నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం చుట్టూ 200 మీటర్ల పరిధిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

# మండలంలో టీడీపీ నుంచి 9 మంది ఎంపీటీసీ నామినేషన్లు

## ఇతర పార్టీల నుంచి నిల్!

గాలివీడు:అక్టోబర్21(మహి న్యూస్): గాలివీడు మండలంలో టీడీపీకి చెందిన 9 మంది అభ్యర్థులు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. గరుగుపల్లి నుంచి పసుపుల వీర రాఘవ, నూలివీడు నుంచి చింతం రెడ్డి పుష్పవతి, గాలివీడు--2 నుంచి పురం శివ పార్వతి, పూలుకుంట నుంచి పూజారి అంజనమ్మ, గూరాన్ చెరువు నుంచి దేరంగుల నాగేశ్వరమ్మ, అరవీడు నుంచి మాధవరం రమేష్ బాబు, పందికుంట--తలముడిపి నుంచి మద్దిరాళ్ల రెడ్డప్ప రెడ్డి, కోర్లకుంట నుంచి పేరము ప్రభాకర్ రెడ్డి, ఎగువ గొట్టివీడు నుంచి నాగన్న గుట్టపాలెం శ్రీదేవి నామినేషన్లు వేశారు. కాగా, ఇప్పటివరకు వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదు. దీంతో మండలంలో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది.

# జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



మదనపల్లె, మహి న్యూస్, అక్టోబరు 21: మదనపల్లెలోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, హెల్ప్‌డెస్క్ సిబ్బందికి స్పష్టమైన విధులు కేటాయించాలని, రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ లక్ష్మీపతి, మదనపల్లె తహసీల్దార్ మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనది



మదనపల్లి, మహి న్యూస్, అక్టోబరు 21: మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నిర్వహణలో వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని శిక్షణను పూర్తిగా అవగాహన కలిగించుకోవాలని డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, ఎల్ డి ఎం ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ లో మైక్రో అబ్జర్వర్లకు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, విధానాలపై డిఆర్డిఏ పిడి, ఎల్ డి ఎం ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని ఎన్నికల్లో అప్రమత్తంగా మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్లలో, కౌంటింగ్లలో కౌంటింగ్ ప్రక్రియలో వారి పాత్ర ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకొని వారికి వచ్చే సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ నిర్వహించి అవగాహన కలిగించారు.

# కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు!

## ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజుల పాటు ఉత్సవాలు ఐదు రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులు.. భద్రత, వైద్య, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి




కడప, మహి న్యూస్ అక్టోబర్ 21: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలను ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దర్గా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ముషాయిరా హాలులో దర్గా నిర్వాహకులు ఆవిష్కరించారు. ఐదు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

### ఐదు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు

ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 25వ తేదీన గంధం మహోత్సవం, 26వ తేదీన ఉరుసు మహోత్సవం నిర్వహించనున్నారు. 27వ తేదీన 82వ ముషాయిరా కార్యక్రమం, 28వ తేదీన సమాఖాని కార్యక్రమం జరగనుంది. 29వ తేదీన పీఠాధిపతి ఊరేగింపు, జులూస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 29వ తేదీ రాత్రి పీఠాధిపతి ఊరేగింపులో భాగంగా కడప గోకుల్ సర్కిల్ వద్ద ప్రముఖ సంగీత విద్వాంసుడు శివమణి సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు.

### భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు

ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపడుతున్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. భక్తులు దర్గాకు చేరుకునేందుకు అవసరమైన బస్సు సౌకర్యాలను కల్పించేందుకు రవాణాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### భద్రతకు పటిష్ఠ చర్యలు

ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. విద్యుత్ సరఫరాపై విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నారు. దర్గా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉరుసు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు దర్గా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేశారు.

# ఎన్నికల నామినేషన్లకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు!

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అభ్యర్థులు ఎలాంటి భయం లేకుండా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు డీఎస్పీ వెంకట్రామయ్య




రాజంపేట, మహి న్యూస్ అక్టోబర్ 21: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు. రాజంపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల భద్రత, పోలీసుల ఆంక్షలు, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. రేపటి నుంచి ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి మండలంలోనూ 144 సెక్షన్, పోలీసు చట్టంలోని 30వ నిబంధన అమలులో ఉంటాయని పేర్కొన్నారు.

### నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

నామినేషన్ల సందర్భంగా ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో వాహనాలకు అనుమతి ఉండదని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని వివరించారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో నాలుగు మండలాలు రాజంపేట పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఉండగా, మరో రెండు మండలాలు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు అధికారులు సమన్వయంతో భద్రతా చర్యలు చేపడతారని పేర్కొన్నారు.

### భయం లేకుండా నామినేషన్లు దాఖలు చేసుకోండి

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని డీఎస్పీ వెంకట్రామయ్య భరోసా ఇచ్చారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఈ మీడియా సమావేశంలో రాజంపేట రూరల్ సీఐ లింగప్ప, అర్బన్ సీఐ హేమ సుందరం పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల దాఖలులో ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

మదనపల్లె, మహి న్యూస్, అక్టోబర్ 21: అన్నమయ్య జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ద్వితీయ సాధారణ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్ల దాఖలుకు సంబంధించి అధికారులకు మరియు అభ్యర్థులకు పలు సూచనలు, నిబంధనలను వెల్లడించారు.

### నామినేషన్లకు సంబంధించిన ముఖ్యమైన మార్గదర్శకాలు:



1. నామినేషన్ల స్వీకరణ సమయం: అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు.
2. ఎంపీటీసీ అభ్యర్థుల అర్హత: అభ్యర్థి సంబంధిత మండల ప్రజా పరిషత్ పరిధిలోని ఏదైనా ఎంపీటీసీ స్థానంలో ఓటరుగా నమోదై ఉండాలి. ప్రతిపాదకుడు మాత్రం అభ్యర్థి పోటీ చేసే నిర్దిష్ట ఎంపీటీసీ స్థానంలో ఓటరుగా ఉండాలి.
3. జెడ్పీటీసీ అభ్యర్థుల అర్హత: అభ్యర్థి జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని ఏదైనా జెడ్పీటీసీ స్థానంలో ఓటరుగా నమోదై ఉండాలి. ప్రతిపాదకుడు అభ్యర్థి పోటీ చేసే సంబంధిత జెడ్పీటీసీ స్థానంలో ఓటరుగా ఉండాలి.
4. నామినేషన్ సమర్పణ: అభ్యర్థి స్వయంగా లేదా ప్రతిపాదకుడు సంబంధిత రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించాలి.
5. అనుమతించే వ్యక్తుల సంఖ్య: నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థితో పాటు గరిష్ఠంగా మరో ఇద్దరికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతి ఉంటుంది.
6. వాహనాల అనుమతి: నామినేషన్ స్వీకరణ కేంద్రం నుంచి 100 మీటర్ల పరిధిలోకి ఒక వాహనానికి మాత్రమే అనుమతి ఉంటుంది.
7. నామినేషన్ సెట్లు: అభ్యర్థి అవసరాన్ని బట్టి ఒకటి కంటే ఎక్కువ సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చు.
8. కుల ధ్రువీకరణ పత్రాలు: ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు అధికారిక కుల ధ్రువీకరణ పత్రాన్ని లేదా నిబంధనల ప్రకారం అర్హత కలిగిన రెవెన్యూ అధికారి ఎదుట చేసిన డిక్లరేషన్‌ను సమర్పించవచ్చు.
9. జెడ్పీటీసీ డిపాజిట్ రుసుము: జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.6,000, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.3,000 చెల్లించాలి.
10. ఎంపీటీసీ డిపాజిట్ రుసుము: జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.3,000, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,500 చెల్లించాలి.
11. ఫారమ్-ఏ సమర్పణ: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు సంబంధించి ఫారమ్-ఏను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం 5:00 గంటల్లోగా జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలి.
12. ఫారమ్-బీ సమర్పణ: ఫారమ్-బీను నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజైన అక్టోబర్ 27వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల్లోగా సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయాలి.
13. ఎన్నికల గుర్తుల ఎంపిక: రిజర్వు గుర్తు లేని నమోదిత రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన ఉచిత గుర్తుల జాబితా నుంచి ప్రాధాన్యతా క్రమంలో మూడు గుర్తులను ఎంపిక చేసుకోవాలి.
14. స్వీయ ప్రకటన తప్పనిసరి: ప్రతి అభ్యర్థి తన నేరచరిత్ర, ఆస్తులు, అప్పులు, విద్యార్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన స్వీయ ప్రకటన (సెల్ఫ్-డిక్లరేషన్) ఫారమ్‌ను నామినేషన్‌తో పాటు సమర్పించాలి.
15. ఎన్నికల వ్యయ ఖాతాలు: ఎన్నికల వ్యయ ఖాతాల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారి సమక్షంలో డిక్లరేషన్‌పై సంతకం చేయాలి.

ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. అభ్యర్థులు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని, నిర్ణీత గడువులోగా నామినేషన్లు సమర్పించాలని సూచించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com